15 . 01. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

గురువారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 222 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH


సంక్రాంతి పండగ శోభ మీ జీవితంలో
వెలుగులు నింపాలని కోరుకుంటూ..

పాఠకులకు, ప్రకటనకర్తలకు, పాత్రికేయులకు,
ప్రజాప్రతి నిధులకు, అధికారులకు,
మిత్రులకు శ్రేయోభిలషులకు
మీకు, మీ కుటుంబ సభ్యులకు




వెలుతురు

- యాజమాన్యం

గమనిక :-
సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నేడు కార్యాలయానికి సెలవు.. తిరిగి పునఃదర్శనం శనివారం

## మురుగున్ నివాసంలో పొంగల్ వేడుకలు

- స్వయంగా పొంగలి వండిన ప్రధాని మోడీ





**న్యూఢిల్లీ,జనవరి14 వెలుతురు:**
పొంగల్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీలోని కేంద్రమంత్రి మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు

## 18న ఖమ్మం జిల్లాలో సిఎం పర్యటన

- సిపిఐ మహాసభలకు రేవంత్ హాజరు

**ఖమ్మం,జనవరి14 వెలుతురు:**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 18న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న సీపీఐ జాతీయ మహాసభల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. అదేరోజు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో రూ. 25 కోట్లతో



## పండుగ వేళ జర్నలిస్టుల అరెస్ట్ దారుణం

- ఎమర్జెన్సీ రోజులు గుర్తుకొస్తున్నాయి: కేటీఆర్




**హైదరాబాద్ వెలుతురు జనవరి 14:**
పండుగ సమయంలో ముగ్గురు జర్నలిస్టులను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలన ప్రతిసారి ఎమర్జెన్సీ రోజులను గుర్తుకు తెస్తోందని విమర్శించారు. జర్నలిస్టులను నేరస్తుల్లా చూస్తూ వ్యవహరించడంలో తెలంగాణ డీజీపీ అతిగా ముందుకెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణకు నోటీసులు ఇచ్చి పిలవాల్సిన అవసరం ఉండగా, అర్ధరాత్రి జర్నలిస్టుల ఇళ్లలోకి వెళ్లి అరెస్టు చేయడం పూర్తిగా

# కేంద్రం నుండి నిధుల వరద కొనసాగాలంటే....

- కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించండి
- కరీంనగర్ ప్రజలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ విజ?ప్తి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన 51 డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు వేణు
- బండారు వేణుతోపాటు 50 మంది బీఆర్ఎస్ నాయకులు బీజేపీలో చేరిక
- బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ సాధినేని మునీందర్, రాంనగర్ కల్వకుంట్ల ప్రమోద్ రావు, మంకమ్మ తోట గాజె శివరాం
- కాషాయ కండువా కప్పి ఆయా నేతలను పార్టీలోకి ఆహ్వానించిన బండి సంజయ్



**కరీంనగర్ వెలుతురు జనవరి 14:**
కేంద్రం నుండి నిధుల వరద కొనసాగాలంటే కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రజలకు విజ?ప్తి చేశారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో అత్యధిక డివిజన్లలో బీజేపీ కార్పోరేటర్లను గెలిపించాలని కోరారు. తద్వారా కరీంనగర్ ను మరింతగా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కరీంనగర్ అభివృద్ధికి నయాపైసా ఖర్చు చేయలేదన్నారు. కాంగ్రెస్ తోపాటు అధికారంలోకి లేని బీఆర్ఎస్ కు ఓటేయడంవల్ల అభివృద్ధి ఆగిపోయే ప్రమాదముందని తెలిపారు. ఈరోజు బీఆర్ఎస్ కు చెందిన 51వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు వేణు, మల్లంపహడ్ మాజీ సర్పంచ్



## రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

- మంత్రి పొన్నం ప్రభాకర్



## చేనేత కార్మికుల రుణమాఫీ కోసం 16.27 కోట్లకు అదనంగా పరిపాలన అనుమతులు జారీ



- గతంలో 33 కోట్లు రుణమాఫీ నిధులు విడుదల
- 48.31 కోట్ల రుణమాఫీ ద్వారా మొత్తం 6784 మంది
- చేనేత కార్మికులకు లబ్ధి - మంత్రి తుమ్మల

**హైదరాబాద్ వెలుతురు జనవరి 14:**
గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హామీ మేరకు, చేనేత కార్మికులకు లక్ష వరకు రుణమాఫీ కోసం 16.27 కోట్లకు అదనంగా పరిపాలన అనుమతులు జారీ అయినట్టు మంత్రి తుమ్మల తెలిపారు. గతంలో 33 కోట్లు రూపాయలు నిధులు చేనేత కార్మికులు రుణమాఫి

## భోగి వేడుకల్లో పాల్గొన్న చంద్రబాబు కుటుంబం

- సంప్రదాయ ముగ్గుల పోటీలు..ఎడ్ల బండ్లపై ఊరేగింపు
- స్థానిక చిన్నారులకు ఆటల పోటీలు..పాల్గొన్న దేవాన్ష్
- గంగిరెద్దుల విన్యాసాలతో సందడిగా నారావారి పల్లె



**కుప్పం,జనవరి14 వెలుతురు:**
సంస్కృతి, సంప్రదాయలు చాటి చెప్పేలా నారావారిపల్లిలో భోగి పండగ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ భోగి వేడుకల్లో సీఎం చంద్రబాబు నాయుడు కుటుంబసమేతంగా పాల్గొంటున్నారు. వరుసగా రెండోరోజు తన స్వగ్రామం నారావారిపల్లెలో సంక్రాంతి వేడుకల్లో చంద్రబాబు కుటుంబం పాల్గొంది. హరిదాసుల సంకీర్తనలు, గంగిరెద్దుల ప్రదర్శనలు భార్య భువనేశ్వరితో సహా కుటుంబసభ్యులతో కలిసి సీఎం చంద్రబాబు ఆసక్తిగా తిలకించారు. ఇక బుధవారం భోగి పండగ వేళ.. సీఎం చంద్రబాబు మనవడు దేవాన్ష్, నందమూరి బాలకృష్ణ చిన్న




## 18న ఖమ్మం జిల్లాలో సిఎం పర్యటన

నూతనంగా నిర్మించిన మద్దులపల్లి మార్కెట్ యార్డ్, రూ.25 కోట్లతో నిర్మించిన నర్సింగ్ కళాశాల ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అదేవిధంగా రూ.108 కోట్లతో నిర్మించబోయే జేఎన్‌టీయూ భవన నిర్మాణానికి వర్చువల్‌గా సీఎం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉంది. అందులో భాగంగా మద్దులపల్లి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంతాన్ని సీపీ సునీల్‌దత్, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ పిల్లి.రాంప్రసాద్, మార్కెట్ చైర్మన్ హరినాదబాబులు పరిశీలించారు.

## పండుగ వేళ జర్నలిస్టుల అరెస్ట్ దారుణం

అతిశయోక్తి అని అన్నారు. అరెస్ట్ చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ కేసుల్లో ఏ ఒక్క సెక్షన్ కూడా నాన్‌బెయిలబుల్ కాదని పేర్కొన్నారు. అలా ఉండగా, అర్ధరాత్రి అరెస్టులతో జర్నలిస్టులు, వారి కుటుంబాలను భయభ్రాంతులకు గురి చేయడం ఎందుకని ప్రశ్నించారు. ద్యూ లీగల్ ప్రాసెస్‌ను అనుసరించాలని, కాంగ్రెస్ పార్టీ యొక్క మురికి రాజకీయాలు, అసమర్థ నాయకత్వానికి డీజీపీ లోనుకావద్దని కేటీఆర్ సూచించారు. అంతేకాదు, ఈ వ్యవహారంలో అసలు లీక్ సోర్స్ ఎవరో బయటకు రావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అనుకూల టీవీ చానల్ ఒక కథనాన్ని సంబంధిత పెద్దల సహకారం లేకుండా ప్రసారం చేస్తుందా? అని కేటీఆర్ ప్రశ్నించారు.

## కేంద్రం నుండి నిధుల వరద కొనసాగాలంటే....

సాధినేని మునీందర్, 46వ డివిజన్ సీనియర్ నేతలు ప్రమోద్ రావు, గాజె శివరాం బీజేపీలో చేరారు. వీరితోపాటు వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి తరలివచ్చి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా బండారు వేణు, సాధినేని మునీందర్, ప్రమోద్ రావు, గాజె శివరాం మాట్లాడుతూ కేంద్రం నుండి వచ్చిన నిధులవల్లే కరీంనగర్ కార్పొరేషన్ లో అభివృద్ధి జరిగిందని చెప్పారు. బండి సంజయ్ కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులను తీసుకురావడంవల్లే అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు స్మార్ట్ సిటీ నిధులు, అమృత్ నిధులుసహా అనేక రూపాల్లో కేంద్రం నిధులు విడుదల చేస్తోందన్నారు. బీజేపీ సిద్ధాంతాలు, కరీంనగర్ అభివృద్ధికి బండి సంజయ్ చేస్తున్న క్రుషికి ఆకర్షితులై బిజెపిలో చేరినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, నగర మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, సీనియర్ నాయకులు కోమాల అంజనేయులు, వాసాల రమేశ్, బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల రుణమాఫీ కోసం 16.27 కోట్లకు అదనంగా పరిపాలన అనుమతులు జారీ

వారి అకౌంట్స్ లో జమ చేయుటకు ఆయా జిల్లాలకు విడుదల చేయడం జరిగిందనీ తెలిపారు. 1.4.2017 నుంచి 31.3.2024 వరకు లక్ష రూపాయలు వరకు ఉన్న చేనేత కార్మికుల వ్యక్తిగత రుణాలు మాఫీ కానున్నాయి. మొత్తం 6784 మంది చేనేత కార్మికులకు రుణమాఫీ ద్వారా లబ్ధి పొందుతున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి చేనేత కార్మికుల సంక్షేమం కోసం దాదాపు 960 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. చేనేత కార్మికులకు ఎల్లప్పుడు పని కల్పించాలనే ఉద్ధేశ్యంతో అన్ని ప్రభుత్వ శాఖలు టెస్కో నుండే వస్త్రాలు కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్టు, అందుకు అనుగుణంగా ఇప్పటికే 896 కోట్ల విలువైన వస్త్రాలకు వివిధ ప్రభుత్వ శాఖల నుండి ఆరఅబశ్రీశ్రీర్లు వచ్చాయని తెలిపారు. ఇందిరా మహిళాశక్తి చీరల పథకం ద్వారా 30 వేల మర మగ్గాలకు నిరంతరం పని కల్పించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. 150 కోట్ల రూపాయలతో చేనేత అభయహస్తం పథకాన్ని అమలు చేస్తున్నామని, గత ప్రభుత్వం కార్మికులకు చెల్లించకుండా వదిలేసిన 290 కోట్లను నేతన్నకు చేయూత పథకం కింద కార్మికుల ఖాతాలలో జమ చేశామన్నారు. .చేనేత సహకార సంఘాల నుంచి వస్త్రాలు కొనుగోలు చేసి చేనేత వస్త్ర ప్రదర్శన మరియు వర్కింగ్ క్యాపిటల్ సపోర్ట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరంలో జిల్లా సహకార బ్యాంకులు ద్వారా 78 సహకార సంఘాలకు 19 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ మంజూరు చేశామని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. మా ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల ఈ సందర్భంగా మరోసారి తెలియజేశారు.

## భోగి వేడుకల్లో పాల్గొన్న చంద్రబాబు కుటుంబం

కుమార్తె తేజస్వినీ, శ్రీభరత్ దంపతుల పిల్లలు ఎద్దుల బండిలో ఊరేగారు. ఈ సందర్భంగా ఎద్దుల బండిని బెలూన్లతో అందంగా అలంకరించారు. ఈ ఎద్దుల బండిపై వారు వారంతా అటుఇటు తిరిగారు. దేవాన్ష్‌తోపాటు శ్రీభరత్ దంపతుల చిన్నారులు సైతం ఈ సందర్భంగా గ్రామంలోని పిల్లలందరికీ చేతులు ఊపుతూ ఎద్దుల బండిలో తిరిగారు. అనంతరం ఈ ఎడ్ల బండి దిగి.. స్థానికంగా ఉన్న చిన్నపిల్లకు వీరు షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక పిల్లల్లో ఆనందం వెల్లువిరిసింది. తన స్వగ్రామం నారావారిపల్లిలో సంక్రాంతి సంబరాలు జరుపుకునేందుకు సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు మంత్రి నారా లోకేశ్ స్వగ్రామానికి చేరుకున్న సంగతి తెలిసిందే. నాలుగు రోజులపాటు వీరు స్వగ్రామంలోనే ఉండి.. సంక్రాంతి సంబరాలు జరుపుకోనున్నారు. మంగళవారం ఉదయం స్వగ్రామంలో ఏర్పాటు చేసిన.. ముగ్గుల పోటీలను సీఎం సతీమణి నారా భువనేశ్వరితోపాటు నారా బ్రాహ్మణి పరిశీలించారు. లాగే చిన్నారులకు ఆటల పోటీలు.. మ్యూజికల్ చైర్స్, బ్యాలెన్స్ వాకింగ్, గన్నీ బ్యాగ్ రేస్, లెమన్ అండ్ స్పూన్, కాక్ ÷ట్, త్రీలెగ్ రేస్, గ్లాస్ అండ్ బెలూన్ రన్ తదితర క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో భారీగా బాలురు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. అలాగే గ్రామస్తుల నుంచి అర్జీలను సీఎంతోపాటు ఆయన తనయుడు, మంత్రి నారా లోకేశ్ స్వీకరించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా వారికి తండ్రి తనయులు భరోసా ఇచ్చారు. ఇక మంగళవారం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సైతం సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. నాలుగు రోజులపాటు ఈ సంబరాల్లో పాల్గొని సీఎం చంద్రబాబు నాయుడు తిరిగి అమరావతికి చేరుకోనున్నారు.

## మురుగున్ నివాసంలో పొంగల్ వేడుకలు

ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భగా తొలుత ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రధాని నిర్వహించారు. అనంతరం ఆయనే స్వయంగా పొంగల్ వండారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ గోవులకు పూజ చేశారు. పొంగల్ వేడుకల్లో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొన్నారు. మరోవైపు ఈ పొంగల్ వేడుకను పలువురు ప్రముఖులు ఘనంగా జరుపుకుంటున్నారు. అలానే దేశ వ్యాప్తంగా ప్రజలు వివిధ రకాల వంటకాలు చేసుకుని, ఇళ్లను అలకరించుకుని పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు.

## పల్లెల్లో అంతటా సంక్రాంతి శోభ

- కూటమి రాకతో పల్లెల్లో ప్రశాంత జీవనం
- డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

**అమరావతి,జనవరి14 వెలుతురు:**
తెలుగు రాష్ట్రాల్లోని పల్లెలు సంక్రాంతి శోభతో కళకళలాడుతున్నాయని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ పండుగ అనగానే మన మదిలో మెదిలేది భోగిమంటలు, గంగిరెద్దులు, రంగవల్లులు, హరిదాసు కీర్తనలు, సంప్రదాయ పందేలు, కొత్తదుస్తులు, పిండి వంటలేనని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రాకతో ఏపీ అంతటా ప్రశాంతత వెల్లివిరుస్తోందన్న సంగతిని వేరే ప్రస్తావించవలసిన అవసరం లేనేలేదన్నారు. శాంతి, సామరస్యం ఉన్నచోట రోజూ పండుగే. ఇలాంటి తరుణంలో జరుగుతున్న ఈ సంక్రాంతితో ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలని కోరుకుంటున్నాను. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించి ఉత్తరాయణ పుణ్యాన్ని ప్రసాదించే ఈ పండుగ తెలుగువారందరికీ సర్వైశ్వర్యం ప్రసాదించాలని దేవుడిని కోరుకుంటున్నానని పవన్ పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రజలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి సౌభాగ్యాన్ని అందించాలని సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా పవన్ ఆకాంక్షించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో పల్లెలు పండుగ శోభతో కళకళలాడుతున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం రాకతో ఆంధ్రప్రదేశ్ అంతటా ప్రశాంతత వెల్లివిరుస్తోందన్నారు. శాంతి, సామరస్యం ఉన్నచోట రోజూ పండుగే అని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ఇటువంటి తరుణంలో జరుగుతున్న ఈ సంక్రాంతి పండుగ నాడు ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలని పవన్ కోరారు.

# మహబూబ్‌నగర్, నల్గొండలు వెనకబడిన జిల్లాలు

- ఇప్పడే అభివృద్ధి దిశగా సాగుతున్నాయి
- జిల్లా పర్యటనలో పలు కార్యక్రమాలకు మంత్రుల శ్రీకారం





**మహబూబ్‌నగర్,జనవరి14 వెలుతురు:**
మహబూబ్‌నగర్, నల్గొండలు వెనకబడిన జిల్లాలని.. ఇప్పుడు ఈ రెండు జిల్లాలు అభివృద్ధి దిశగా ముందుకు వెళు తున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వాకిటి శ్రీహరి పర్యటించారు. ఈ సందర్భంగా భూత్పూర్‌లో వివిధ అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం.. కోమటిరెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రాంత బిడ్డ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి జరుగుతోందన్నారు. నేడు రూ.60 కోట్లతో మూడు మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. అలాగే కురుమూర్తి స్వామి దేవాలయానికి ఘాట్ రోడ్డు కోసం రూ.140 కోట్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 90 శాతం పనులు పూర్తయినట్లు బీఆర్ఎస్ చెబుతోందని.. కానీ రూ.27000 కోట్లు మాత్రమే ఎలా ఖర్చు అయిందని ఆయన ప్రశ్నించారు. దక్షిణ తెలంగాణపై కేసీఆర్‌కు ప్రేమ లేదని.. అందుకే ఇక్కడ కేవలం మూడు సీట్లు మాత్రమే వచ్చాయని మంత్రి వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా దక్కలేదని విమర్శించారు. 20 రోజుల్లో మునిసిపల్ ఎన్నికలు, త్వరలో జిల్లా పరిషత్ ఎన్నికలు రాబోతున్నాయని కోమటిరెడ్డి వెంకట రెడ్డి తెలిపారు. ఈ రెండు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా ఉండాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఎప్పుడో ఒకసారి బయటకు వచ్చేవారని.. కానీ రేవంత్ రెడ్డి ఎల్లవేళలా ప్రజల్లోనే ఉంటారని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూత్పూర్ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# మహిళా ఐఎఎస్‌పై అసత్య కథనాలు

- అందుకే చట్టప్రకారం విలేకర్ల అరెస్ట్
- విచారణకు రమ్మంటే పారిపోతే ఎలా
- రాత్రికి రాత్రే ఫ్లైట్ టిక్కెట్ బుక్ చేసుకుని పరారీ
- అందుకే ఇద్దరిని అరెస్ట్ చేశాం.. వివరాలు త్వరలో వెల్లడిస్తాం
- మీడియాతో నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్



**హైదరాబాద్,జనవరి14 వెలుతురు:**
ఒక మహిళా ఐఏఎస్ అధికారిపై వ్యక్తిగత విమర్శలు చేసిన వ్యవహారంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఈ కేసులో మీడియా ప్రతినిధుల అరెస్టుపై సీపీ స్పందించారు. మీడియా ప్రతినిధులు విచారణకు సహకరించాలన్నారు. నిందితులు ఎక్కడున్నా పట్టుకొస్తాం. ఓ టీవీ ఛానెల్ సీఈవో ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. పిలిస్తే.. విచారణకు రావాలి కదా అంటూ.. రిపోర్టర్లు ఎందుకు పారిపోతున్నారని అన్నారు.అప్పటికప్పుడు ఫ్లైట్ టికెట్లు బుక్ చేసుకుని బ్యాంకాక్ పారిపోయేందుకు ప్రయత్నిస్తేనే అదుపులోకి తీసుకున్నాం. మరో రిపోర్టర్ విచారణకు వస్తానని చెప్పి సెల్ ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకున్నారు. అందుకే వారిని అరెస్ట్ చేసి విచారిస్తున్నాం.త్వరలోనే అన్ని వివరాలు వెల్లడిస్తాం అంతా చట్ట ప్రకారమే చేస్తాం. చట్టం తనపని తాను చేసుకుపోతుందని సజ్జన్నార్ అన్నారు. ప్రజా జీవితంలో విమర్శలు సహజం. విమర్శలు సహేతుకంగా ఉండాలి. ఎలాంటి ఆధారాలు లేకుండా మహిళా అధికారిపై వ్యక్తిగత విమర్శలు చేయడం క్రూరత్వమే అవుతుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తున్నారు. మహిళా అధికారులపై అసత్య కథనాలు ప్రసారమైతే వాళ్లు సమాజంలో ఎలా పనిచేయగలుగుతారని నిలదీసారు. మహిళా అధికారులను కించపరుస్తూ వార్తలు ఎలా రాస్తారు. అందరూ ఆత్మ విమర్శ చేసుకోవాలి. సీఎంపై అవమానకర వార్తలు వేయడంతో మరో కేసు నమోదైంది. ఈ రెండు కేసులకు సంబంధించి సిట్ విచారణ జరుపుతోందని సీపీ తెలిపారు.

# జర్నలిస్టుల అరెస్టు దారుణం

- విచారణ జరిగే లోపే అరెస్టులు ఎందుకు
- రేవంత్ రెడ్డిలో భయం నాటుకుందేమో
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,జనవరి14 వెలుతురు:**
తెలంగాణలో జర్నలిస్టుల అక్రమ అరెస్టుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ప్రజాస్వామ్యపు నాలుగో స్తంభమైన జర్నలిజం పట్ల, జర్నలిస్టుల పట్ల తెలంగాణ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనైతికమని తెలిపారు. ఓ న్యూస్ రిపోర్ట్ విషయంలో తలెత్తిన వివాదంపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన 8 మంది సభ్యుల స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ ఇంకా విచారణ జరుపుతూనే ఉందని.. ఇంతలోపే రాష్ట్ర ప్రభుత్వం దూకుడుగా వ్యవహరించి, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే జర్నలిస్టుల ఇళ్లపై దాడి చేసి, ఇంటి తలుపులు ధ్వంసం చేసి వారిని అరెస్టు చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. విచారణ పూర్తయ్యాక, తప్పొప్పులు పరిశీలించి చర్యలు తీసుకోవాలి. కానీ.. ఇలా ముందుగానే అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన సిట్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నమ్మకం లేదా? లేక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారా? అని నిలదీశారు. అక్రమంగా అరెస్టు చేసిన జర్నలిస్టులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిష్పక్షపాతంగా సిట్‌తో విచారణ జరిపించాలి. అంతే తప్ప జర్నలిస్టులను బెదిరించే, భయపెట్టే చర్యలకు పాల్పడకూడదని డిమాండ్ చేశారు.

## మోడీ సంక్రాంతి, మాఘబిహు శుభాకాంక్షలు




**న్యూఢిల్లీ,జనవరి14 వెలుతురు:**
ప్రధాని మోడీ ప్రజలకు మకరసంక్రాంతి, మాఘ బిహు మరియు పొంగల్ శుభాకాంక్షలు తెలిపారు. మకర సంక్రాంతి శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ.. భారతీయ సంస్కృతి -సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే నువ్వులు, బెల్లం తీపితో నిండిన ఈ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం,శ్రేయస్సు, విజయం నింపాలని కోరారు. సూర్యుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన ప్రార్థించారు. అస్సాంతో పాటు ఈశాన్య రాష్ట్రాలు నేడు మాఘ బిహు పండుగను జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. పొంగల్ పర్వదినం సందర్భంగా తమిళనాడు ప్రజలకు కూడా శు భాకాంక్షలు తెలుపుతున్నట్లు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ పండగ రైతులు, వారి కుటుంబాల జీవితాల్లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. ఈ పండగ మనల్ని పోషించే వారికి కృతజ్ఞతలు తెలియజేయడం, తద్వారా మన సమాజాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రజలు ఆత్మవిశ్వాసం, ఆశావాదాన్ని కలిగివుండాలని పేర్కొన్నారు. ఈసంవత్సరం ప్రజలందరికీ శ్రేయస్సు, సానుకూలత మరియు మంచి ఆరోగ్యం కలిగి ఉండాలని తెలిపారు.

# శబరిగిరులపై మకరజ్యోతి దర్శనం

- మార్మోగిన స్వామి శరణం నామస్మరణం
- పులకించిపోయిన అయ్యప్ప భక్తులు

**తిరువనంతపురం,జనవరి14 వెలుతురు:**
శబరిగిరులపై మకర జ్యోతి దర్శనమిచ్చింది. దాంతో స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణల మధ్య మకర జ్యోతిని అయ్యప్ప మాలధారణలో ఉన్న స్వాములు భక్తి తన్మయత్వంతో దర్శించుకున్నారు. జనవరి 14వ తేదీ మకర సంక్రాంతి సందర్భంగా సాయంత్రం 6.30 గంటల నుంచి 6.45 గంటల మధ్య మకర జ్యోతి దర్శనమిచ్చింది. అయితే ఈ సారి మకరవిలక్కు ఉత్సవాలకు వస్తున్న భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఉన్నతాధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. కేరళ హైకోర్టు ఆదేశాలతో దర్శన కోటాపై ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. దాంతో పోలీసులు పక్కాగా భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ మకర దర్శనం కోసం సన్నిధానం, పంబ, శబరిమల కొండ, నీలిమల ప్రాంతాలు అయ్యప్ప స్వాములతో కిక్కిరిసిపోయాయి. దాంతో బుధవారం ఉదయం 10గంటల తర్వాత పంబ నుంచి సన్నిధానానికి భక్తులను అనుమతించ లేదని సమాచారం. పంచగిరులు.. నీలిమల, కరిమల, శబరిమల, అప్పాచిమేడు, అలుదామేడు ప్రాంతాల్లో ఈ దివ్య జ్యోతి దర్శనం స్పష్టంగా కనిపించింది. దాంతో ఆయా ప్రాంతాలన్నీ భక్తులతో నిండిపోయాయి. శబరిమలలో సంక్రాంతి పండగ వేళ.. పంచగిరులపై మకరవిలక్కు (మకర జ్యోతి)గా అయ్యప్ప స్వామి వారు దర్శనమిస్తారని భక్తులు ప్రగాఢ విశ్వాసం. గత కొన్ని శతాబ్దాలుగా ఈ ఆచారం కొనసాగుతోంది. దాంతో లక్షలాది మంది భక్తులు శబరిమలకు మకర సంక్రాంతి వేళ.. తరలివస్తారు. మరోవైపు ఈ రోజు అంటే.. బుధవారం మధ్యాహ్నం 3.13 గంటల నుంచి మకర సంక్రాంతి పుణ్యకాలం ప్రారంభమైంది. దీంతో




స్వామివారికి మేల్ శాంతుల పేరిట తంత్రిలు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఇక జనవరి 12వ తేదీన పందళం రాజప్రసాదం నుంచి బయలుదేరిన స్వామివారి ఆభరణాలు ఈ రోజు సాయంత్రం 5.20 గంటలకు స్వామివారి సన్నిధికి చేరుకున్నాయి. వాటిని స్వామివారికి అలంకరించి.. మహదీపారాధన నిర్వహించారు. ఈ దీపారాధన అనంతరం పొన్నంబలమేడు కొండపై మకరజ్యోతి మూడుసార్లు దర్శనమిచ్చింది. అంటే సాయంత్రం 6.30 గంటల నుంచి 6.45 గంటల వరకు అంటే పావుగంట మధ్య మూడుసార్లు స్వామివారు దీప రూపంలో దర్శనమిచ్చారు. జనవరి 19వ తేదీ వరకు స్వామివారి దర్శనం కొనసాగనుంది. ఆ మరునాడు అంటే జనవరి 20వ తేదీ ఆలయాన్ని మూసివేయనున్నారు.

## భోగి భోగ, భాగ్యాలు అందించాలి: మంత్రి నిమ్మల

**భీమవరం,జనవరి14 వెలుతురు:**



రాష్ట్ర ప్రజలకు మంత్రి నిమ్మల రామానాయుడు భోగి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రజలందరికీ భోగి భోగ, భాగ్యాలు అందించాలని ఆకాంక్షించారు. మన తెలుగు సంప్రదాయాలను యువత కొనసాగించాలని కోరారు. కూటమి ప్రభుత్వ సుపరిపాలనలో గ్రామీణ ప్రాంతాలు సంక్రాంతి శోభతో విరాజిల్లుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ అరాచక పాలన నుంచి విముక్తి పొంది నేడు సుఖ సంతోషాలతో ప్రజలు సంక్రాంతి పండుగను జరుపుకుంటున్నారని అన్నారు. సీఎం చంద్రబాబు పాలనలో ఇరిగేషన్ రంగం గాడిలో పెట్టడంతో ప్రతి ఎకరానికి సాగు నీరందుతోందని తెలిపారు. ఇబ్బందులు లేని వ్యవసాయాన్ని అన్నదాతలు చేస్తున్నారని మంత్రి నిమ్మల పేర్కొన్నారు.

https://epaper.velthuru.com

జనరల్ వార్తలు

వెలుతురు

# మత్స్య అభివృద్ధి మరియు స్టేట్ సెక్టార్ పథకం ద్వారా 100 శాతం రాయితీ పై శనిగరం చెరువులో రొయ్యపిల్లలు విడుదల చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్..







**సిద్దిపేట జిల్లా వెలుతురు జనవరి 14:**
మత్స్య అభివృద్ధి మరియు స్టేట్ సెక్టార్ పథకం ద్వారా 100 శాతం రాయితీ పై శనిగరం చెరువులో రొయ్యపిల్లలు విడుదల చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట గ్రంథలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి,కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మలా జయరాజ్, శనిగరం సర్పంచ్ లింగంపల్లి లక్ష్మీ నారాయణ ,మత్స్య సొసైటీ నాయకులు ,ఇతర అధికారులు , ముఖ్య నేతలు.. హుస్నాబాద్ నియోజకవర్గంలో మొత్తం 47 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఉన్నాయి..వాటిలో 4144 మంది సభ్యులు ఉన్నారు హుస్నాబాద్ నియోజకవర్గంలో మొత్తం 166 చెరువులకు గాను 38 లక్షల 92 వేల చేప పిల్లలు విడుదలకు ప్రణాళికలు వేయగా ఇప్పటి వరకు 26 చెరువుల్లో 26 లక్షల 69 వేల 860 చేప పిల్లలు విడుదల చేయడం జరిగింది.. దీని వ్యయం 46.08 లక్షలు హుస్నాబాద్ నియోజకవర్గంలో 2 చెరువులకు గాను 5 లక్షల రొయ్య పిల్లలను విడుదల చేయుటకు ప్రణాళికను సిద్ధం చేయడం జరిగింది. దీని వ్యయం 13.58 లక్షలు.. శనిగరం రిజర్వాయర్ లో మొత్తం 9.87 లక్షలు ఇందుకు గాను ప్రభుత్వం 17.04 లక్షలు ఖర్చు చేసింది.. శనిగరం రిజర్వాయర్ లో ఈ సంవత్సరానికి గాను 4.00 లక్షల రొయ్య పిల్లలను విడుదల చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయగా ప్రభుత్వం 10?84 లక్షలు ఖర్చు చేయడం జరిగింది.. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అందరికీ భోగి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు శనిగరం చెరువులో రొయ్యపిల్లలు విడుదల చేయడం జరిగింది మత్స్య సంపద ప్రకృతి లో పెరిగేది శరీరానికి ఆరోగ్యానికి చేపలు మంచివి. చెరువుల్లో ప్రభుత్వమే చేప పిల్లలు ,రొయ్యలు విడుదల చేస్తుంది. కరీంనగర్ ,హుస్నాబాద్ చెరువులో మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారు చేప పిల్లలు విడుదల చేశారు.. మన చెరువుల్లో రొయ్యపిల్లలు విడుదల చేస్తున్నాం.. మీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటా.. రాజీవ్ రహదారి మెయిన్ రోడ్డు పై ఫిష్ మార్కెట్ పెట్టాలని ప్రతిపాదనలు చేశా.. కరీంనగర్ ,గోదావరి ఖని ఇతర జిల్లాల వాళ్ళు హైదరాబాద్ నుండి వచ్చి పోయే వరకు కొనుగోళ్ళు చేస్తారు.. స్థల సేకరణ జరగగానే ఇక్కడ ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేస్తాం.. బొమ్మ చేపల ఉత్పత్తి కరీంనగర్ కేంద్రంగా ప్రకటించారు.. శనిగరం చెరువులో చేప పిల్లలు పెంపకానికి అనువుగా ఉంది.. అక్కడ నుండి పిల్లలు పోయాయి.. మత్స్య సంపద పై ప్రభుత్వం ఉపాధి కల్పన కు చర్యలు తీసుకుంటుంది.. చేప ఉత్పత్తి కేంద్రాల్లో చేప పిల్లలు పెంపకాలు జరుగుతున్నాయి.. ముదిరాజ్, గంగ పుత్రుల కోసం వాకిటి శ్రీహరి గారు తపన పడతారు.. ఉత్తర తెలంగాణ లో అయిన కరీంనగర్ జిల్లాల్లో ప్రతి చెరువులో చేప పిల్లలు వేయాలి వరదలకు ముందు వేయడం వల్ల చేప పిల్లలు కొట్టుకుపోతున్నాయి.. ప్రతి సంవత్సరం వరదలు పోయిన తర్వాత నే అన్ని చెరువుల్లో చేప పిల్లలు వేసేలా చర్యలు తీసుకోవాలి.. మరింత శ్రమ పడి రాజకీయాలు అతీతంగా మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందాం.. ఏ సమస్య ఉన్న పరిష్కారం చేసుకుందాం.. గ్రామాల్లో శానిటేషన్ , గ్రీనరీ ,ప్లాంటేషన్ మీ పరిధిలో ఉన్నవి మీరు చేయండి.. బద్దిపడగ మీదుగా బ్రిడ్జి కూడా వస్తుంది.. చేప పిల్లలు, రొయ్యలు మనకి ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి ఉపయోగపడుతుంది..

## బిజెపి పాలిస్తున్న పలు రాష్ట్రాలలో జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులపై జరుగుతున్న దాడుల పట్ల బీజేపీ పూర్తి మౌనం పాటించడం గమనార్హం.

- **ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా భావించబడే మీడియాపై దాడులు జరుగుతున్నప్పటికీ, వాటిని ఖండించాల్సిన బాధ్యత కలిగిన బీజేపీ నేతలు స్పందించకపోవడం దురదృష్టకరం.**
- **పి ప్రసన్నకుమార్ శర్మ తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కారదర్శి.**

**హైదరాబాద్ వెలుతురు జనవరి 14:**
భారతీయ జనతా పార్టీ పాలిస్తున్న పలు రాష్ట్రాలలో జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులపై జరుగుతున్న దాడుల పట్ల బీజేపీ పూర్తి మౌనం పాటించడం గమనార్హం. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా భావించబడే మీడియాపై దాడులు జరుగుతున్నప్పటికీ, వాటిని ఖండించాల్సిన బాధ్యత కలిగిన బీజేపీ నేతలు స్పందించకపోవడం దురదృష్టకరం. ఇదే సమయంలో తెలంగాణ రాష్ట్రంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, మంత్రులపై కావాలని లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రజల్లో ప్రభుత్వంపై, అధికార యంత్రాంగంపై చెడు అభిప్రాయం కలిగించేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తులను పోలీసులు చట్టబద్ధంగా ప్రశ్నిస్తే, దానిని బీజేపీ నేతలు ఖండించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనం. బీజేపీ పాలిత రాష్ట్రాలలో ప్రభుత్వ వైఫల్యాలను, అక్రమాలను



ప్రజలకు తెలియజేస్తున్న జర్నలిస్టులపై దాడులు జరుగుతున్న సందర్భాల్లో, కొన్నిచోట్ల వారు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా ఉన్నాయి. అప్పుడు బీజేపీ నాయకుల ఖండనలు ఎక్కడ ఉంటాయి? మీడియా స్వేచ్ఛపై మీ నిబద్ధత ఇదేనా? ప్రజాస్వామ్య విలువలు, చట్టపాలన, భావ స్వేచ్ఛలపై బీజేపీకి నిజంగా గౌరవం ఉంటే, దేశవ్యాప్తంగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ముందుగా ఖండించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఇదేనా మీరు చెప్పుకునే సనాతన ధర్మ రాజకీయ చరిత్ర? ఇదేనా ప్రజాస్వామ్యంపై మీ నిబద్ధత?

## థయిలాండ్లో రైలుపై జారిపడిన క్రేన్, 22 మంది మృతి



**థయిలాండ్ వెలుతురు జనవరి 14:**
థయిలాండ్లో జరిగిన రైలు ప్రమాదంలో 22 మంది చనిపోయారు. ఓ క్రేన్ జారిపడటంతో రైలు పట్టాలు తప్పడంతో ఈ ప్రమాదం జరిగిందని నివేదికలు తెలిపాయి. ఈ ఘటనలో అనేకమందికి గాయాలు అయినట్లు చెప్పాయి. ఈ ప్రమాదం బ్యాంకాక్ నుంచి 230 కిలోమీటర్ల దూరంలో జరిగింది. ప్రమాద సమయంలో రైలులో 150 మంది ప్రయాణికులు ఉన్నారని, అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారని సమాచారం

## భార్యను చంపి మొండెం మంచం మీద, తలను డ్రమ్ములో పడేసిన యూపీలోని వ్యక్తి



**ఉత్తరప్రదేశ్ వెలుతురు జనవరి 14:**
ఉత్తరప్రదేశ్లోని ఫిరోజాబాద్లో అశుతోష్ అనే వ్యక్తి తన ముగ్గురు సోదరులతో కలిసి తన భార్య లతాదేవీని హత్య చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ మహిళ తల డ్రమ్, ఆమె మొండెం ఇంటి లోపల మంచం మీద దొరికిందని పలు వార్తా కథనాలు తెలిపాయి. దంపతుల మధ్య తరచుగా గొడవలు జరిగేవని స్థానికులు చెబుతున్నారు. నిందితుడైన భర్తను పోలీసులు అరెస్టు చేశారు. ఈ దంపతులకు 25 సంవత్సరాల క్రితం వివాహమైంది.

## జిల్లాల పునర్విభజన చిక్కు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై అనిశ్చితి!



**హైదరాబాద్ వెలుతురు జనవరి 14, 2026:**
జిల్లాల పునర్విభజన చిక్కు.. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై అనిశ్చితి! రాష్ట్రంలో జిల్లాల పునర్విభజనపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన హాట్ టాపిక్‌గా మారింది. జిల్లాల హేతుబద్ధీకరణపై జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం ప్రకటించారు. వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశాన్ని చర్చించి, పార్టీల అభిప్రాయాలు తీసుకుని మార్గదర్శకాలు ఖరారు చేస్తామని స్పష్టం చేశారు. దీంతో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలపై సస్పెన్స్ నెలకొంది. ప్రభుత్వం జిల్లాల పునర్విభజన ప్రక్రియను పూర్తి చేయడానికి ఈ ఏడాది చివరి వరకు సమయం పట్టవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికలు ప్రస్తుత జిల్లాల ప్రాతిపదికన జరుగుతాయా లేక పునర్విభజన తర్వాత జరుగుతాయా అనే చర్చ మొదలైంది.

## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం 10% సెస్ వసూలు

**అమరావతి వెలుతురు జనవరి 14:**
ఏపీలో రహదారి ప్రమాదాల నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సొంత వాహనాల లైఫ్ ట్యాక్స్కు అదనంగా 10 శాతం రహదారి భద్రతా సెస్ వసూలు చేసేందుకు ఆర్డినెన్స్ జారీ చేసింది. 'ఏపీ మోటార్ వాహన పన్ను చట్టం–1963' సవరణకు మంత్రివర్గం, గవర్నర్ ఆమోదం లభించింది. దీని ప్రకారం, ఇకపై వాహనం కొనుగోలు చేసే సమయంలో లైఫ్ ట్యాక్స్‌తో పాటు ఈ సెస్ కూడా చెల్లించాల్సి ఉంటుంది. ఈ సెస్ ద్వారా సేకరించిన నిధులను రోడ్ల మరమ్మతులు, బ్లాక్ స్పాట్ల తొలగించడానికి వినియోగించనున్నారు.

## అర్ధరాత్రి పూట జర్నలిస్టుల అక్రమ అరెస్టులను ఖండించిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం

**హైదరాబాద్ వెలుతురు జనవరి 14:**

TUWJ Telangana State Union of Working Journalists (Reg.No. H-9/2014)

జర్నలిస్టులు, వార్త సంస్థ గాని నిరాధారమైన, అసత్య వార్త కథనాలు రాస్తే ఆ విషయంలో ఖండన కోరుకోవచ్చు అప్పటికీ వారు స్పందించకపోతే చట్ట పరమైన చర్యలు తీసుకోవచ్చు కానీ, ఇలా అర్ధరాత్రి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా జర్నలిస్టులను అరెస్టు చేయడం సరైంది కాదు ఎన్టీవీ జర్నలిస్టులు దొంతు రమేష్, పరిపూర్ణ చారి, సుధీర్ జర్నలిజంలో కొనసాగుతున్న సీనియర్ జర్నలిస్టులు. వీరి అరెస్టును ఖండిస్తున్నాం అర్ధరాత్రి పూట తీవ్రవాదుల్లా అరెస్టు చేయడం ఎంత మాత్రం సమంజసం కాదు. వెంటనే ప్రభుత్వం అరెస్టు చేసిన జర్నలిస్టులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం – తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం



# సంపాదకీయం.. సంక్రాంతితోనే ఉత్తరాయణం ప్రారంభం !



కాలగమనంలో మార్పును సూచించేదే సంక్రాంతి. చలికాం ముగిసిపోయి..వెచ్చని అడుగులు పడుతున్నాయన్న సంకేతం ఇచ్చేదే సంక్రాంతి. సూర్యుడు దక్షిణాయనం నుంచి ఉత్తరాయణంలోకి పయనించేది కూడా సంక్రాంతి నుంచే. మకర సంక్రాంతి రోజున సూర్యుడు ధనుస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. ఉత్తరాయణం పుణ్యకాలం మొదలవుతుంది. ఈ ఉత్తరాయణాన్ని దేవతలకు సంబంధించిన కాలంగా పరిగణిస్తారు. అందుకే ఈ కాలాన్ని ఆధ్యాత్మికంగా ఎంతో శుభప్రదంగా పరిగణిస్తారు. ఈరోజు నుంచి వివాహం, గృహప్రవేశం, నామకరణం, కొత్త వ్యాపారం వంటి ఇతర శుభ కార్యాలపై ఉన్న నిషేధం కూడా తొలగిపోతుంది. హిందువుల పండుగలు అన్నీ కానుగతిని బట్టి నిర్ణయించినవే. ఇందులో శాస్త్రీయతో పాటు, బలమైన సందేశం ఉంది. పండగల వైశిష్ట్యం అంతాఇంతా కాదు. ప్రతి పండగ వెనక పరమార్థం ఉంది. వాటిని ఆరించే విధంగా చేస్తున్నవే పండగలు. సంక్రాంతి పండగ తెలుగు వారికి పెద్ద పండగే అయినా...దేశంలోని పలు ప్రాంతాల్లో దీనిని పలు రకాలుగా జరుపు కుంటారు. తెలుగు పంచాంగం ప్రకారం మకర సంక్రాంతి పండుగని సూర్యుడు రాశి మార్పు ఉత్తరాయణం ప్రారంభానికి సూచికగా భావిస్తారు. ఇదే రోజున శ్రీమహావిష్ణువుకు అంకితం చేసిన షట్తిల ఏకాదశి అరుదైన కలయిక ఏర్పడుతోందని చెబుతున్నారు పండితులు. ఈ ప్రత్యేక యోగంలో చేసే పవిత్ర స్నానం, దానధర్మాలు, పూజలు మామూలు రోజులు చేసే పూజాఫలం కంటే అనేక రెట్లు ఎక్కువ పుణ్యాన్ని ఇస్తుందని నమ్ముతారు. షట్తిల ఏకాదశి ఉండటం వల్ల ఈరోజుకు మరింత విశిష్టత, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఏర్పడింది. తెలుగు రాష్ట్రాల్లో మకర సంక్రాంతి పండుగకి ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉంది.

హిందువులు ఈ సంక్రాంతి పండుగని పెద్ద పండుగగా జరుపుకుంటారు. అంతే కాకుండా ఆధ్యాత్మిక శుద్ధి, నూతన శక్తికి సంబంధించిన పండుగగా పరిగణిస్తారు. ఈ పండుగ వేళ పవిత్ర స్నానాలు, దానధర్మాలు, పూజలు, సూర్యారాధన వంటి అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. సూర్యభగవానుడు మకర రాశిలోకి ప్రవేశించి ఉత్తరాయణం ప్రారంభిస్తాడు. అలాగే హిందూ సంప్రదాయం ప్రకారం మకర సంక్రాంతి రోజు చేసే దానధర్మాలు, పుణ్య కార్యాలు, పరిహారాలు ఏడాది పొడవునా సుఖశాంతులు, సిరిసంపదలు, శ్రేయస్సు కలిగిస్తాయని నమ్మకం. ఈ సంక్రాంతి పండుగ రోజు సాధారణంగా ఇరుగు పొరుగు వారికి పసుపు, కుంకుమ, గాజులు, పూలు, పండ్లు ఇస్తారు. సంక్రాంతి పండుగ, మకర సంక్రాంతి పండుగ అందమైన రంగవల్లులకు.. గొబ్బెమ్మలకు.. హరిదాసుల పాటలకు.. బసవన్నల ఆటలకు.. నువ్వుల మిఠాయిలకు.. గాలిపటాలు ఎగరేయడానికి ఇలా ఎన్నో సంబరాలకు ప్రసిద్ధి. ఈ సంక్రాంతి పండుగను పంటల పండుగ అని.. అలాగే మార్పు తీసుకొచ్చే పండుగ అని కూడా అంటారు. అలాగే ఈ పండుగలు అనేవి మన వర్తమాన, భవిష్యత్తులను గుర్తుచేస్తూ.. స్పృహతో మలచుకోవాలి అనే విషయాలను గుర్తుచేస్తాయి. అంతే కాకుండా ఈ సంక్రాంతి పండుగ రోజున సూర్య భగవానుడిని నియమ నిష్టలతో భక్తి శ్రద్ధలతో పూజించి నైవేద్యాలు సమర్పించడం వల్ల ప్రత్యక్ష దైవమైన సూర్య భగవానుడి ఆశీస్సులు పుష్కలంగా ఉంటాయని పండితులు చెబుతారు. వేకువజామున లేచి తలంటుకుని స్నానం చేసి సూర్యభగవానుడికి నమస్కరించి అర్ఘ్యం వదలాల్సి ఉంటుంది. అంటే ఈ పండుగ రోజుల్లో స్నానం చేయకపోతే కనుక 7 జన్మల పాటు రోగాల బారిన పడి నిర్ధనుడై జీవిస్తాడని శాస్త్రంలో చెప్పారు. కాబట్టి పవిత్రమైన సూర్య సంక్రమణం సమయంలో స్నానం చేయడం ఎంతో శుభప్రదం. ఈ పండుగ మూడు రోజులు ఎంత పని ఉన్నా ఎలా ఉన్నా స్నానం మాత్రం తప్పకుండా చేసి శుచిగా ఉండాలి.ముఖ్యంగా ఈ మూడు రోజులు తెల్లవారు జామున నిద్రలేచి సూర్యోదయం వేళ స్నానం చేసి సూర్య నమస్కారం చేస్తే ఎంతో పుణ్యప్రదం. భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ రోజుల్లో ఆచరించే పూజలు, నోములు,బొమ్మల కొలువు ఎంతో ఆనందంతో పాటు సర్వ శుభాలను కలగజేస్తాయని నమ్మకం కలుగుతుంది. పంచభూతాలలో పరమాత్మను దర్శించగలిగి, జ్ఞానమనే చీకటి నుంచి వెలుగు మార్గాన పయనమే సంక్రాంతి సూర్యదేవుడికి ఫలపుష్పాదులను సమర్పించి పూజిస్తారు. సంవత్సరంలో పన్నెండు సంక్రాంతులు వచ్చినా సూర్యుడు మకరరాశిలో ప్రవేశించే కాలం పుణ్యపదమని నమ్మకం. ధనుర్మాసంలో వానలు తగ్గి భూమి పొడిగా ఉంటుంది. ఆవుపేడ కలిపిన నీటిని చల్లి ముగ్గులు పెడితే కంటికి ఇంపుగా ఉండడమే కాకుండా పురుగులు, విష కీటకాలు ఇంట్లోకి రావు. సున్నంతో పెట్టిన ముగ్గులు, గడపలు, గొబ్బెమ్మలకు పెట్టిన పసుపు కుంకుమలు ఇంటికి శోభనివ్వడమే కాకుండా పసుపు సూక్ష్మజీవు లను నశింపజేస్తుంది. హరిదాసులు, నందీశ్వరుడినే నాట్యమాడించే గంగిరెద్దుల వారు ఇచ్చినది తీసుకుని సంతృప్తిగా వెళ్లడం దానగుణాన్ని పెంపొందిస్తుంది. క్రాంతి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే బంధువులు, సన్నిహితుల కోసం సంప్రదాయ వంటలు తయారు చేస్తారు. సాధారణంగా సంక్రాంతి నైవేద్యాలలో కట్టుపొంగలి, చక్కెర పొంగలి ఉంటాయి. పొంగలిలో ఉపయోగించే పెసరపప్పు, మిరియాలు, జీలకర్ర, అల్లం శ్లేష్మాన్ని పోగొట్టి ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. నెయ్యి శరీరానికి పుష్టిని, ఎముకలకు బలాన్ని ఇస్తుంది. తెల్లవారు జామునే లేవడం, స్నానం, భగవంతుని ప్రార్థించడం, పూజ, నైవేద్యాలు, ఆరోగ్య కారకం. పార్వతి దేవి శివుని భక్తగా పొందడానికి తపస్సు చేసి పూజించి.. పెసరపప్పు, బియ్యం, నెయ్యి కలిపి వండిన పొంగలిని నివేదన చేసినట్లు పురాణ కథనం.

## మరోమారు రాజ్యసభకు నో

**- దిగ్విజయ్‌కు పార్టీ పరోక్ష సూచన**



**భోపాల్,జనవరి14( వెలుతురు):**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మధ్యప్రదేశ్ మాజీ సీఎం దిగ్విజయ్ సింగ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మూడోసారి రాజ్యసభకు పోటీ చేయడం లేదని చెప్పారు. ఏప్రిల్ 2026లో ఆయన పదవీకాలం ముగియనున్నది. అయితే మధ్యప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ శాఖ అధ్యక్షుడు ప్రదీప్ అహిర్‌వార్ నుంచి అభ్యర్థన రావడం వల్ల దిగ్విజయ్ తన రాజ్యసభ సీటును త్యాగం చేయబోతున్నట్లు తెలుస్తున్నది.షెడ్యూల్ కులాలకు చెందిన నేతను ఎగువ సభకు పంపాలని భావిస్తున్నట్లు ప్రదీప్ తెలిపారు. జనవరి 13వ తేదీన ప్రదీన్ ఓ లేఖ రాశారు. సామాజిక న్యాయం కోసం మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు కాంగ్రెస్ సీటుపై ఓ దళితుడిని పంపాలని భావిస్తున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లో ఎస్సీలు 17 శాతం ఉన్నట్లు తెలిపారు. రాజ్యసభను వదిలేది నా చేతుల్లో లేదని, కానీ తన రాజ్యసభ సీటును ఖాళీ చేస్తున్నానని దిగ్విజయ్ ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. 2014 నుంచి ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. మధ్యప్రదేశ్ సీఎంగా యాన రెండు సార్లు బాధ్యతలు నిర్వర్తించారు. 1993 నుంచి 2003 వరకు ఆయన సీఎంగా చేశారు. 2003లో ఓడి పోయిన తర్వాత రాజకీయాలకు దిగ్విజయ్ స్వస్తి పలికారు. పదేళ్ల తర్వాత ఆయన రాజ్యసభలోకి ఎంట్రీ ఇచ్చారు.

## పడిపోయిన టమోటా ధరలు

**మదనపల్లె మార్కెట్‌లో కిలో 25కే విక్రయం**

**మదనపల్లె,జనవరి14( వెలుతురు):**



మదనపల్లెలో కిలో టమోటా రూ.25కు పడిపోయాయి. మంగళ వారం మదనపల్లె వ్యవసాయ మార్కెట్‌కు 90 మెట్రిక్ టన్నుల టమోటా మాత్రమే వచ్చాయి. వాటిలో పది కిలోల మొదటి రకం టమోటాలు రూ.250, రెండో రకం రూ.230, మూడో రకం రూ.200లతో వ్యాపారులు రైతుల వద్ద కొనుగోలు చేశారని మార్కెట్ సెక్రటరీ జగదీష్ తెలిపారు. పదిరోజుల క్రితం కిలో టమోట రూ.50 పలుకగా, వారం రోజులుగా రేట్లు రోజు రోజుకు తగ్గు ముఖం పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరలు పతనం కావడంతో కనీసం పంటలు వేసేందుకు ఖర్చు చేసిన పెట్టుబడి కూడా రావడం లేదని, ధరలు ఇలాగే కొనసాగితే వ్యవసాయం చేయకుండా మానేయడమే మేలని రైతులు అంటున్నారు. మార్కెట్ యార్డులో ధరలు పతనం కాగా బహిరంగ మార్కెట్‌లో మాత్రం టమోటా ధరలు అకాశాన్నంటు తుండడంతో వినియోగదారులు బేంబేలెత్తుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో మొదటి రకం కిలో టమోటా రూ.50 పలుకుతుండడం గమనార్హం. మరికొన్ని చోట్ల ఈ ధర మరింత ఎక్కువగా తీసుకుంటున్నారు. ఈ ధరలవల్ల పంట పండించే రైతు తీవ్రంగా నష్టపోతుండగా వ్యాపారులు మాత్రం అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు స్పందించి రైతులకు గిట్టుబాటు బాట ధర కల్పించేలా చర్యలు తీసుకోవాల్సి కోరుతున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో భోగి సంబరాలు

**- భోగిమంటలు వేసిన రాష్ట్రాల ప్రజలు**
**- భోగి వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు**



**విజయవాడ,జనవరి14( వెలుతురు):**
తెలుగు రాష్ట్రల్లో భోగి సంబరాలు మొదలయ్యాయి. వేకువజామునే భోగిమంటలు వేసి ఆనందంగా పండగను ప్రారంభించారు. హైదరాబాద్ తదితర గ్రామాల్లో ఉదయమే భోగిమంటలు వేశారు. గేటెడ్ కమ్యూనిటీల్లో పెద్ద ఎత్తున భోగి జరుపుకున్నారు. ఏపీ వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. మూడు రోజుల సంక్రాంతి పండుగలో తొలిరోజు భోగి సంబరాలు వైభవంగా జరిగాయి. బుధవారం తెల్లవారుజామున ఇంటి ముంగిళ్లలో భోగి సంబరాలు ఘనంగా నిర్వహించారు. భోగి మంటలు వేసుకుంటూ ఆటపాటలతో రాష్ట్ర ప్రజలు ఉత్సాహంగా గడిపారు . సూర్య భగవానుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించే సమయాన్ని 'మకర సంక్రాంతి' అని అంటారు. ఈ పండుగకు సరిగ్గా ఒక రోజు ముందు 'భోగి' పండుగను జరుపుకుంటారు. అలాగే భోగి రోజు సాయంకాలం సమయంలో బొమ్మల కొలువును కూడా జరుపుతారు. రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఉత్సాహంగా భోగి సంబరాల్లో పాలుపంచుకున్నారు. విజయవాడలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. వివాన్ గేటెడ్ కమ్యూనిటీలో అత్యంత వైభవోపేతంగా భోగి సంబరాలు నిర్వహించారు. అటు ప్రముఖ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో భోగి సంబరాలు అంబరాన్నంటాయి. తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లెలో భోగి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు స్వగ్రామం సొంత ఇంటి వద్ద భోగి పండుగ నేపథ్యంలో టెంకాయ, అరటి ఆకులతో ప్రత్యేక తోరణాలతో అలంకరించారు. పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం పెదఅమిరంలో ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు నివాసం వద్ద భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాజకీయ ప్రముఖులు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప సభాపతి భోగి మంటలు వెలిగించారు. ఏలూరూ సమీపంలోని దుగ్గిరాలలో నిర్వహించిన సంక్రాంతి వేడుకలలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఎమ్మెల్యే. ఆపై భోగి మంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. విశాఖపట్నంలోని ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో మహా సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భోగి మంటలు వేశారు. ఈ వేడుకల్లో పెద్దఎత్తున స్థానికులు పాల్గొన్నారు. ఈనెల 9 నుంచి 16 వరకు కాలేజీ గ్రౌండ్స్‌లో మహా సంక్రాంతి సంబరాలు జరగనున్నాయి. ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా సెట్టింగ్స్, సాంప్రదాయ బద్ధమైన నృత్యాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. నెల్లూరు జిల్లాలో పెద్దఎత్తున భోగి సంబరాలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో నిర్వహించిన భోగి సంబరాల్లో మంత్రి నారాయణ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ప్రజలతో కలిసి భోగి పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందని మంత్రి నారాయణ అన్నారు. ప్రజలందరూ అష్టయిశ్వర్యాలతో తులతూగాలని మంత్రి ఆకాంక్షించారు. విజయవాడలో భోగి మంటలతో సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. వాడ వాడలా తెల్లవారుజాము నుంచే ప్రజలు భోగి మంటలు వేశారు. ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో భోగి వేడుకలు నిర్వహించారు. ఎంపీ శాస్త్రోక్తంగా పూజలు చేసి భోగి మంటలు వెలిగించారు. ఈ వేడుకల్లో టీడీపీ నేతలు గద్దె అనురాధ, బొప్పన భవకుమార్ తదితరులు పాల్గొన్నారు. గత ప్రభుత్వంలో జగన్ ఫొటోతో ముద్రించిన పాస్ పుస్తకాలను భోగి మంటల్లో వేశారు టీడీపీ నేతలు. గంగిరెద్దులు, హరిదాసు కీర్తనలతో తెలుగు మహిళలు సందడి చేశారు. విజయవాడ గొల్లపూడిలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పార్థసారథి పాల్గొన్నారు. వేడుకలలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రికి మైలవరం శాసనసభ్యుడు వసంత కృష్ణ ప్రసాద్, స్థానిక నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆస్తి పత్రాలపై గత ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ఫొటోతో రూపొందించిన జీవో కాపీలను స్థానిక రైతులు, మంత్రి, ఎమ్మెల్యే కలిసి భోగి మంటలలో వేసి తగలబెట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందని మంత్రి పార్థసారథి తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రపంచమంతా గుర్తిస్తోందన్నారు. వైసీపీ నాయకులకు రాష్ట్రంలో అభివృద్ధి కనిపించకపోవడం సిగ్గుచేటు అంటూ మంత్రి పార్థసారథి మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు హోంమంత్రి అనిత. అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి మంత్రి నివాసం వద్ద కుటుంబ సమేతంగా భోగి వేడుకలో అనిత పాల్గొన్నారు. భోగి పర్వదినం సందర్భంగా హోంమంత్రి నివాసం కోలాహలంగా మారింది. సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా భోగి వేడుకలు నిర్వహించారు. భోగి పండుగ వ్యవసాయ సంస్కృతికి ప్రతీకగా, రైతు జీవితంతో విడదీయరాని పండుగ అని అనిత అన్నారు. పాత కష్టాలను వదిలి.. కొత్త ఆశలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ భోగి పండుగ రాష్ట్ర ప్రజలకు మంచి ఫలితాలు తీసుకురావాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, సమృద్ధి వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తూ పాలన సాగిస్తున్నారని హోం మంత్రి పేర్కొన్నారు. కుటుంబసభ్యులతో కలిసి ఆమె భోగి మంటలు వేసి సందడి చేశారు. అనంతరం గో పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వేడుకల్లో ఏర్పాటు చేసిన కేరళ డప్పులను మంత్రి అనిత కొద్దిసేపు వాయించి అందరిలో ఉత్సాహం నింపారు

## కర్నాకటలోనూ చైనా మంజా పంజా

**- బైక్‌పై వెళుతుండగా చుట్టుకున్న మంజా**
**- తీవ్ర రక్త స్రావతంతో అక్కడిక్కడే మృతి**

**బెంగళూరు,జనవరి14( వెలుతురు):**
చైనా మాంజా యమ పాశంగా మారి దేశవ్యాప్తంగా అనేక మందిని బలి తీసుకుంటోంది. తాజాగా కర్ణాటకకు చెందిన ఓ బైకర్ ఈ మాంజా కారణంగా దుర్మరణం చెందారు. బీదర్ జిల్లా తలమడగి వంతెన సమీపంలో ఈ ఘటన జరిగింది. బాధితుడిని సంజు కుమార్ హాళసమణిగా గుర్తించారు. హాళసమణి బైక్ డ్రైవ్ చేసుకుంటూ వెళుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఆయన మెడకు మాంజా చుట్టుకోవడంతో కోసుకుపోయి గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావమైంది. ఆయన తన కూతురికి ఫోన్ చేసి సమాచారం అందించే ప్రయత్నంలో ఉండగానే కుప్పకూలిపోయారు. చుట్టుపక్కల వారు గాయాలకు కర్చీఫ్‌లను అడ్డుపెట్టి రక్తస్రావాన్ని ఆపే ప్రయత్నం చేశారు. మరికొందరు అంబులెన్స్‌ను పిలిపించారు. అయితే, బాధితుడిని ఆసుపత్రికి తరలించే క్రమంలోనే కన్నుమూశారు. హాళసమణి మృతికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆయన కుటుంబసభ్యులు ఆరోపించారు. అంబులెన్స్ సకాలంలో వచ్చి ఉంటే ఆయన ప్రాణాలతోనే ఉండి ఉండేవారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ జాప్యమే ఆయన ప్రాణాలను తీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన జరిగిన ప్రాంతంలో మృతుడి బంధువులు, స్థానికులు ధర్నాకు దిగారు. ఎమ్జ్గ÷న్సీ సర్వీసులను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చైనా మాంజాపై నిషేధాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరారు. ఇక ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. దర్యాప్తు ప్రారంభించామని పోలీసులు తెలిపారు. మకర సంక్రాంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా గాలిపటాలను ఎగురవేయడం సంప్రదాయంగా వస్తున్న విషయం తెలిసిందే. అయితే, గాలిపటాల కోసం సాధారణ మాంజాలకు బదులుగా కొందరు చైనా మాంజాలను వినియోగించడంతో ప్రమాదాలు ఎదురవుతున్నాయి. విద్యుత్ స్తంభాలు, వైర్ల నుంచి వేళ్లాడే మాంజాలు వాహనదారులకు చుట్టుకుని ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ముఖ్యంగా టూవీలర్స్‌పై ప్రయాణించే వారికి ఇవి యమ పాశాలుగా మారుతున్నాయి.

# కంఠంమ మహేశ్వరుని ఆలయ శుభ్రతతో పునర్జీవించిన సంప్రదాయం...

**- బెస్ట్ ఫ్రెండ్స్ యూత్ ముందడుగు**



**నూతనకల్ జనవరి 14 :**

చిల్పకుంట్ల గ్రామానికి శతాబ్దాలుగా ఆధ్యాత్మిక అండగా నిలుస్తున్న గౌడ్ల ఆరాధ్య దైవం శ్రీ కంఠంమ మహేశ్వరుని ఆలయం నిర్లక్ష్యానికి గురై అడవిని తలపించే స్థితికి చేరుకుంది. పదమూడేళ్లుగా పండుగ నిర్వహణ నిలిచిపోవడం గ్రామస్తుల హృదయాలను కలచివేసిన బాధాకర పరిణామంగా మారింది. కష్టాల్లో ఉన్నవారికి కనికరం చూపుతూ, మొక్కుకున్న వారికి మోక్షం ప్రసాదించే కంఠంమ మహేశ్వరుని పండుగ జరగకపోవడం గ్రామ సంస్కృతి, సంప్రదాయాలకు తీరని లోటుగా భావించిన 'బెస్ట్ ఫ్రెండ్ష యువకులు ముందుకొచ్చారు. ఎలాగైనా ఆలయాన్ని శుభ్రపరచి, పండుగను తిరిగి గ్రామానికి తీసుకురావాలన్న సంకల్పంతో బుధవారం దేవాలయ ప్రాంగణంలో విస్తృత శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. జేసీబీ సహాయంతో ఏళ్ల తరబడి పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, ఆలయ పరిసరాలకు మళ్లీ శోభను తీసుకొచ్చారు. ఈ కార్యక్రమం కేవలం శుభ్రతకే పరిమితం కాకుండా, పదమూడేళ్లుగా నిలిచిపోయిన సంప్రదాయానికి మళ్లీ ఊపిరి పోసే ప్రయత్నంగా గ్రామస్తులు అభివర్ణిస్తున్నారు. కంఠంమ మహేశ్వరుని కృపతో త్వరలోనే చిల్పకుంట్ల గ్రామంలో పండుగ వైభవంగా జరగాలని, గౌడ్ల ఐక్యత మరింత బలపడాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు. యువత తీసుకున్న ఈ ముందడుగు ఒక పండుగను కాదు, ఒక సంస్కృతిని పునర్జీవింపజేసే నాందిగా నిలవడం విశేషం. ఈ కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ సభ్యులు తొట్ల సుధాకర్, తొట్ల దయాకర్, నామాల చైతన్య, నామాల శ్రీధర్, నామాల శ్రీకాంత్, బిక్కి పరమేష్, బిక్కి రమేష్ (టీచర్), పులుసు మల్లేష్, పులుసు సుధాకర్, పులుసు మహేష్, బిక్కి వెంకన్న, కారపోతుల వెంకటనారాయణ, తొట్ల ఉప్పలయ్య (జర్నలిస్ట్), తొట్ల అనిల్, చిల్పకుంట్ల గౌడ సంఘం కార్యదర్శి బిక్కి రవి, బిక్కి ప్రవీణ్, బిక్కి మల్లేష్, గుండగాని రమేష్, పులుసు లింగ మల్లయ్య, నామాల సత్తయ్య, పులుసు మహేష్ (చింటూ), జలగం గోపాల్, బోలగాని ఉప్పలయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# హిమాయత్ నగర్‌లో ఘనంగా భోగి పండగ సంబరాలు

**- కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్**





**హైదరాబాద్ వెలుతురు జనవరి 14:**

భోగి పండుగ సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు మేలుకోటి పార్క్ ఆవరణలో భోగి స్నానాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు డివిజన్ ప్రజలందరికీ భోగి , సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, రాజేంద్ర ప్రసాద్, మహేష్, జైస్వాల్, ప్రియ రాజ్, పూర్ణచందర్, రమేష్, మాధవి, బిందియా, సుజాత, పూర్ణిమ, వీణ, సంజీవరెడ్డి, కృష్ణ, కొండయ్య, పురుషోత్తం, సందీప్, శేఖర్, జగదీష్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరుట్ల గ్రామంలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఉజ్వల ఉచిత వంటగ్యాస్ కలెక్షన్ లబ్ధిదారులకు పంపిణీ

**- నిరుపేదలకు వరంమోడీజీ పాలనాకేంద్ర ప్రభుత్వ ఉజ్వలగ్యాస్ పతకం**

**- ఆరుట్ల గ్రామ సర్పంచ్ మానిపాటి శోభా కుమార్, ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్**




మంచాల వెలుతురు జనవరి 14:

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో కేంద్ర ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్నటువంటి ఉజ్వల గ్యాస్ కనెక్షన్ లబ్ధిదారులకు ఆరుట్ల గ్రామ సర్పంచ్ మానిపాటి శోభా కుమార్ ఉప సర్పంచ్ నూకంరాజు ముదిరా జ్ కుమార్ గార్ల చేతులమీదుగాలబ్ధిదారులుఆమంచ రమణ జగన్ ఎండి మరియా బేగం ఫయాజ్ గౌరి గే శ్రీకాంత్ దంపతులకు అందించడం జరిగింది ఈ సందర్భంగా మా ట్లాడుతూప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జీ.గారిపాలనా సబ్ కా సాత్ సబ్ కా వికాస్ సబ్ కా విశ్వాస్ అని కుల,మత ప్రాంత బేధంలేకుండా అ న్నివర్గాల పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ అభివృద్ధేచేయడమే మోదీజీ లక్ష్యం అని అన్నారుఈకార్యక్రమంలోగ్రామపంచాయతీ వార్డు సభ్యులు పున్నంరాము మాడుగుల బాలమణి కృష్ణ గౌడ్ కొండిగారి శ్రవణ్ మహమ్మ ద్ ఇమ్రాన్ గ్రా మాజీ వార్డు సభ్యులు మంకువినోద్ ఎండి సద్దాం గ్రామస్తులు లాలగారి జంగయ్య దన్నేమల్లేష్.అంతటి దశ రథ వెంకటేష్ లొంగారియాదయ్య గుడ్డిమల్లి శ్రీనుముదిరాజ్ పుణ్య ము త్తి సతీష్అమంచ రంజిత్ వెదిరె సంతోష్ రెడ్డి చంద్రశేఖర్ గణేష్ శివ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్ట్‌ల అక్రమ అరెస్ట్ ను ఖండిస్తున్న

**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు జనవరి 14:**

ఎన్టీవీ జర్నలిస్ట్ ల అరెస్ట్ ను బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఖండించారు. అర్ధరాత్రి ఇళ్లలోకి చొరబడి నోటీసులు ఇవ్వకుండా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యంలో ఇది పత్రికా స్వేచ్ఛ వాటి విలువలపై దాడి అని అన్నారు. తలుపులు పగుల గొట్టి ఉగ్రవాదులు లాగా పోలీసులు ప్రవర్తించడమేమిటని ప్రశ్నిస్తున్నాం. ప్రభుత్వం పత్రికా స్విచ్ఛను కాపాడాలని అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు

# డ్రగ్స్ పై అవగాహనా తెల్పిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రభాకర్

**మిర్యాలగూడ జనవరి 13 వెలుతురు:**

బుధవారం రోజున నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ భోగి పండుగ సందర్భంగా తన ఇంటి మాదకద్రవ్యాలు వ్యతిరేకంగా వాటి వల్ల కలిగే నష్టాలను తెలియజేస్తూ కు నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అనే ఇంటి ముందర ముగ్గు వేసి వాటిని సేవించడం వల్ల కలిగే నష్టాలను తెలియజేయడం జరిగింది




# ఆదిపట్ల మున్సిపాలిటీ చింతపల్లిగూడ లో సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ చేసిన డాక్టర్ ఉక్కుల అశోక్

**- సీఎం రిలీఫ్ ఫండ్ డబ్బులు పేద ప్రజలకు వరం**

**- ఆర్.ఎం.పి డాక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉక్కుల అశోక్**



**ఆదిభట్ల వెలుతురు జనవరి 14:**

ఆదిభట్ల మున్సిపాలిటీ చింతపల్లిగూడ గ్రామానికి చెందిన బత్తుల నరసింహారెడ్డి అనారోగ్యంతో ప్రవేట్ వైద్యం చేయించుకున్నాడు ఇతనికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ 60వేల రూపాయలు మంజూరు అయ్యాయి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును చింతపల్లి కూడా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి బత్తుల నరసింహా రెడ్డికి అందజేశారు ఈసందర్భంగా డాక్టర్ ఉక్కుల అశోక్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ పెద్ద వరం లాంటిది అని అన్నారు పేద ప్రజలు ఏదైనా అనారోగ్యానికి గురై హాస్పిటల్ లో వైద్యం చేయించుకుంటే సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు జోగు శేఖర్ గ్రామశాఖ అధ్యక్షులు జోగు నర్సింహా వ్యవసాయ సహకర సంఘం డైరెక్టర్ గుర్రం సుధాకర్ రెడ్డి సీనియర్ నాయకులు చెరుకూరి భిక్షపతి శేరి రమేష్ జోగు ముత్యాలు, కొండ్రు రాములు ఉడుతల రవి గౌడ్ జోగు జంగయ్య బుద్ధ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# ఆరుట్ల గ్రామంలో డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడాత్సావాల్లో పాల్గొన్న సీఐ మధు ఎస్సై వంశీ.

**- సీఐ, ఎస్ఐ లను శాలువతో ఘనంగా సన్మానించిన గ్రామ సర్పంచ్ మానిపాటి శోభకుమార్, ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్**

**- మద్యం తాగి వాహనాలు నడపవద్దు మంచాల సిఐ మధు, ఎస్ఐ వంశీ**



**మంచాల వెలుతురు జనవరి 14:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడావాత్సావల్లో పాల్గొన్న మంచాల పోలీస్ స్టేషన్ సిఐ ఏ మధు ఎస్ఐ వంశీ ఆ రుట్ల గ్రామ సర్పంచ్ మానిపాటి శో భా కుమార్ ఉపసర్పంచ్ నూకం రా జు ముదిరాజ్ ఈ సందర్భంగా మంచాల సీఐ మధు ఎస్సైవంశీ మాట్లాడుతూ వాహనదారులు వాహనం నడిపే సమయంలో అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అని అన్నారు, ముఖ్యంగా హెల్మెట్ లేకుండామద్యం తాగి వాహనం నడపవద్దని సూచించారు ఆరుట్ల గ్రామంలో నిర్వహిస్తు న్న టోర్నమెంట్ ఆవరణ ప్రాంగణంలో యువకులకు అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించి, డ్రైవింగ్ లైసెన్స్ తోపాటు వాహనం పత్రాలు ఉండాలని అన్నారుఈ కా ర్యక్రమంలోవార్డు సభ్యులు నూతనంగా గ్రామపంచాయతీ పాల కమండలి సభ్యులుగాఎన్నికైన శుభ సందర్భంగా సిఐ మధు ని ఎస్ఐ వంశీ ని శాలువతో సత్కరించా రు అనంతరం సి.ఐ మధు గారుఎ స్.ఐ వంశి గారు సర్పంచ్ ఉపస ర్పంచ్ గారిని వారు కూడా శాలువ తోసత్కరించిఅ భినందించారు క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# జమలాతాండలో ఘనంగా ప్రారంభమైన 26వ పాత పంటల జాతర

- రైతులు సేంద్రీయ సాగు వైపు మళ్లాలి - వక్తల పిలుపు...
- 'మొలక' పుస్తకావిష్కరణతో జాతరకు ప్రత్యేక ఆకర్షణ...
- ఎడ్ల బండ్ల ఊరేగింపుతో గ్రామమంతా పండుగ వాతావరణం...
- రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన కార్యక్రమం...











**జహీరాబాద్ వెలుతురు జనవరి 14:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ (డిడియస్), పస్తాపూర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 26వ పాత పంటల జాతర బుధవారం జహీరాబాద్ మండలంలోని జమలాతాండ గ్రామంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. సంప్రదాయ పంటల సంరక్షణ, సేంద్రీయ వ్యవసాయ ప్రోత్సాహం, గ్రామీణ మహిళల ఆర్థిక-సామాజిక అభివృద్ధి లక్ష్యంగా ఈ జాతరను ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్నారు. జాతర ప్రారంభ కార్యక్రమానికి జమలాతాండ గ్రామ సర్పంచ్ మోహన్, జహీరాబాద్ డీఎస్పీ బి. సైదా నాయక్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్. శివలింగం, రూరల్ ఎస్.ఐ కాశీనాథ్, చిరాగ్‌పల్లి ఎస్.ఐ రాజేందర్ రెడ్డి, నెదర్లాండ్ నుండి వచ్చిన విజిటర్ జూలియన్ మస్రి, ఉప సర్పంచ్ బానోవత్ శ్రీను, గ్రామ పెద్దలు, డిడియస్ వైస్ చైర్మన్ డా. వి. రుక్మిణి రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. వి. దివ్య, డిడియస్-కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ ఢ హెడ్ డా. సి. వరప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

### సంప్రదాయ ఆటపాటల నడుమ విత్తనాల ప్రతిష్ఠ:

ముందుగా డిడియస్ మహిళా సంఘాల సభ్యులు సంప్రదాయ ఆటపాటల నడుమ పాత విత్తనాలను ప్రతిష్ఠించి జాతరను ప్రారంభించారు. అనంతరం అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. 26 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పాత పంటల జాతర సందర్భంగా డిడియస్ మహిళా సిబ్బంది ప్రత్యేక గీతాన్ని ఆలపించి అందరినీ ఆకట్టుకున్నారు.

### పాత పంటలే భవిష్యత్‌కు భరోసా - డా. రుక్మిణి రావు:

ఈ సందర్భంగా డా. వి. రుక్మిణి రావు మాట్లాడుతూ, గ్రామీణ మహిళలు పండిస్తున్న పాత పంటలే నేడు దేశమంతటా ప్రజల ఆహారంగా మారుతున్నాయని తెలిపారు. పరిశ్రమలు, వెంచర్లు రావడంతో పంటల విస్తీర్ణం తగ్గిందని, పండించే రైతుల సంఖ్య కూడా తగ్గుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. డిడియస్ ద్వారా అంగన్‌వాడీలు లేని కాలంలో బాల్వాడీలు ఏర్పాటు చేసి చిన్నారులకు పోషకాహారంతో పాటు విద్య అందించామని, ఉపాధి హామీ పథకం రాకముందే ఎండాకాలంలో పనులు కల్పించి మహిళలకు ఉపాధి కల్పించామని తెలిపారు. మహిళల్లో చైతన్యం తీసుకువచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి డిడియస్ కృషి చేస్తోందన్నారు.

### మన వ్యవసాయం - మన ఆరోగ్యం - మన భవిష్యత్ - డా. వి. దివ్య:

డిడియస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. వి. దివ్య మాట్లాడుతూ, మన వ్యవసాయం, మన పంటలు, మన నీరు, మన ఆరోగ్యం నిజంగా సురక్షితంగా ఉన్నాయా అని రైతులను ప్రశ్నించారు. ఒకప్పుడు అందరూ సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించి తినేవారని, నేడు ఎక్కువగా బయటి నుంచి వచ్చిన ఆహారంపై ఆధారపడుతున్నామని అన్నారు. రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకంతో భూమి, పశువులు, మనుషులు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రసాయనాల వినియోగాన్ని తగ్గించి సేంద్రీయ సాగు వైపు మళ్లాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు.

### 'మొలక' పుస్తకావిష్కరణ:

ఈ కార్యక్రమంలో విత్తనాల ప్రాధాన్యతను వివరిస్తూ రూపొందించిన 'మొలక' అనే పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు. మహిళల అనుభవాలు డిడియస్ సభ్యురాలు చాంది బాయి మాట్లాడుతూ, కొర్ర, సామ, సజ్జ, రాగి, జొన్న వంటి పాత పంటలకు డిడియస్ సహకారం అందించి తమ పడిపోయిన భూములను మళ్లీ సాగులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. మెట్లకుంట గ్రామానికి చెందిన సూర్యకళ మాట్లాడుతూ, మన భూమి మన చేతిలో ఉండాలంటే మన విత్తనాలు, మన పశువులు మన దగ్గరే ఉండాలని, పాత పంటలపై పిల్లలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బిడకెన్నె గ్రామానికి చెందిన చంద్రమ్మ పాత పంటలు పండించి తినడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.

### ముఖ్య అతిథుల సందేశాలు:

చిరాగ్‌పల్లి ఎస్.ఐ రాజేందర్ రెడ్డి, రూరల్ ఎస్.ఐ కాశీనాథ్ పాత పంటల ఆహార ప్రాధాన్యతను వివరించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శివలింగం మాట్లాడుతూ యువత వ్యవసాయం నుంచి దూరమవుతున్నారని, సాంప్రదాయ వ్యవసాయంపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. డీఎస్పీ బి. సైదా నాయక్ పాత పంటలు తినడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుందని, పశువుల ఎరువులు వాడి భూమిని కాపాడుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ మోహన్ పాత పంటలకు మద్దతు ధర కల్పిస్తే రైతులు వాటిని ఎక్కువగా సాగు చేస్తారని అన్నారు. రోడ్డు భద్రతపై అవగాహన జాతరలో భాగంగా జహీరాబాద్ పోలీస్ శాఖ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా వాహనదారులకు అవగాహన కల్పించింది. సీట్ బెల్ట్, హెల్మెట్ తప్పనిసరి, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, వేగ నియంత్రణ పాటించాలని సూచిస్తూ ప్రతిజ్ఞ చేయించారు.

### ఎడ్ల బండ్ల ఊరేగింపుతో జాతరకు శుభారంభం:

అనంతరం అతిథులు ఎడ్ల బండ్లకు పూజలు నిర్వహించి బండ్ల ఊరేగింపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిడియస్ సిబ్బంది, కృషి విజ్ఞాన కేంద్రం సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 'భూ భారతి' స్కామ్‌లో అధికారుల పాత్ర? దర్యాప్తు ముమ్మరం

**యాదాద్రి, జనవరి 14 (వెలుతురు):**




యాదాద్రి జిల్లాలో చోటుచేసుకున్న భూ భారతి చలాన్ల దుర్వినియోగం కేసులో అధికారుల పాత్రపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేపట్టారు. కోట్ల రూపాయల విలువైన భూములకు లక్షల్లో స్టాంప్ డ్యూటీ చెల్లించాల్సి ఉండగా, కేవలం రూ.40 నుంచి రూ.50 మాత్రమే చలాన్ కట్టి, మిగతా సొమ్మును అక్రమంగా కాజేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అక్రమ లావాదేవీల్లో భూ భారతి పోర్టల్‌ను ఉపయోగించి భారీ స్థాయిలో అవకతవకలు జరిగినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ వ్యవహారంలో కొందరు అధికారుల సహకారం లేకుండా ఇంత పెద్ద మోసం జరగదనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ భాగోతం వెలుగులోకి రావడంతో అప్రమత్తమైన ప్రభుత్వం భూ భారతి పోర్టల్‌లోని ఇంటర్‌ఫేస్ వ్యవస్థను మరింత బలోపేతం చేసింది. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు అవకాశం లేకుండా సాంకేతిక మార్పులు తీసుకువచ్చినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ స్కామ్‌లో ఇంకా ఎంతమంది పాత్రధారులు ఉన్నారు? ఎంత మేర నష్టం జరిగింది? అన్న అంశాలపై పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## సంక్రాంతి కానుకగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం నామినేటెడ్ పదవులు ఇవ్వాలి.

**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**



**మిర్యాలగూడ వెలుతురు జనవరి 14:** కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమైన పదవులన్ని కేవలం ఒకే ఒక సామాజిక వర్గానికి కేటాయిస్తూ కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించడం లేదని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్రాంతి కానుకగా బీసీలకు నామినేటెడ్ పదవులలో 42 శాతం వాటా ఇవ్వాలని అన్నారు మీ చేతిలో మీరు ఇచ్చే అవకాశం ఉన్న పదవులు ఇవ్వకుండా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అనడం విడ్డూరంగా ఉందన్నారు. 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత లేని పోస్టులే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓట్లు బీసీలవి అధికారం మాత్రం కొన్ని కులాల వారి అనుభవిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య, ధోనేటి శేఖర్ గంటా రాంబాబు యాదవ్ కన్నెబోయిన వినయ్ యాదవ్ గుండు గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నివాసంలో బోగి సంబరాలు

**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 14:** భోగి పండుగను పురస్కరించుకుని సంప్రదాయంగా ఇంటింటా తిరిగే బసవయ్య నేడు నార్కట్ పల్లి పట్టణంలో సందడి చేసింది. ఈ సందర్భంగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ చిరుమర్తి లింగయ్య నివాసానికి బసవయ్య వచ్చి పూజలు, ఆతిథ్యం స్వీకరించింది. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే భోగి పండుగ సందర్భంగా బసవయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించి, రైతాంగ సంక్షేమం, గ్రామాల అభివృద్ధి, ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్థనలు చేశారు. పండుగలు మన సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడే వేదికలని, ఇటువంటి ఆచారాలు భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని ఆయన తెలిపారు..



## శంకరాచారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి

**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 14:** నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు గ్రామానికి చెందిన రాగిపాని శంకరాచారి అకాల మరణం కారణంగా వారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపిటిసి మాజీ దేవస్థానం చైర్మన్ మేకల రాజిరెడ్డి మాట్లాడుతూ



మనోధార్యాన్ని కోల్పో వద్దంటూ వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఆర్థిక సాయం అందించారు. వీరితోపాటు కంభంపాటి వెంకటయ్య గౌడ్ రేగట్టే వెంక రెడ్డి బాలం బిక్షం గారు గాదరి రాంబాబు మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు

## గుండాల మండలం కేంద్రంలో శ్రీ గోదా రంగనాయక కళ్యాణం



**గుండాల, జనవరి 14 (వెలుతురు):** గుండాల మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాసం ముగింపు, సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శ్రీ రంగనాయక స్వామి గోదాదేవి కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో గుండాల గ్రామ సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య భార్గవి దంపతులు, ఉపసర్పంచ్ ఆవుల సాయి ప్రసాద్, ఏలేటి మధుసూదన్ రెడ్డి దంపతులు కళ్యాణ మండపంలో కూర్చొని స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించారు. వేద పండితులు శ్రీనివాస్ శర్మ, అనిల్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహించగా, అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, పులిహోర వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిల్వోజు లింగమూర్తి, మల్లేష్, సూదగాని రామచంద్రయ్య గౌడ్, ఆవుల సురేందర్, బాల లింగం, సాయి తేజ, వెంపటి శ్రీనివాస్, సురేష్, పింగళి విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పల వెంకటేష్ జన్మదినం సందర్భంగా జేపల్లిలో ముగ్గుల పోటీలు

- మొదటి బహుమతి మద్ది ప్రశాంతిరెడ్డి, రెండవ బహుమతి మల్లెపాకుల మణెమ్మ
- విజేతలకు బహుమతులు అందజే సిన బిఆర్ఎస్ నాయకులు



**వెలుతురు, చారకొండ జనవరి 14 :**
బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంక టేష్ జన్మదినం సందర్భంగా బుధవారం చారకొండ మండలం, జేపల్లి గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిం చారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి మద్ది ప్రశాంతిరెడ్డి, రెండవ బహుమతి మల్లెపాకుల మణెమ్మ గెలుచుకున్నారు. గెలుపొందిన వారికి గ్రామ పెద్దలు గునుగంటి శ్రీనివాస్ రావు, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, ఉప్పల వెంకటేష్ యువసేన గ్రామ పంచాయతీ అధ్యక్షుడు మున్నా, వార్డు సభ్యులు మల్లెపాకుల జంగమ్మ, మాజీ వార్డు సభ్యులు తిరుపతయ్య, 3వ వార్డు కంటెస్టెంట్ అభ్యర్థి మల్లెపాకుల పరుశురాం తదితరులు పాల్గొని మొదటి బహుమతికి రూ.3వేలుంపట్టుచీర, రూ.2వ బహుమతికి



2వేలుంపట్టు చీర అందజేయగా, ఈ పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ చీరలు బహుమతిగ అందజేశారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు అభినందనలు తెలిపారు. అంతకు ముందు కేక్ కట్ చేసి ఉప్పల వెంకటేష్ అన్నకి జన్మది న శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో గ్రామస్థులు కుప్పిరెడ్డి రాంరెడ్డి, మద్ది వెంకట్ రెడ్డి, ఇటిక్యాల మల్లారెడ్డి, వి.ఎల్లయ్య, యం.రవికిష్టన్, వి.వెంకటేష్, మునిరామ్, లోకేష్, గ్రామ బిఆర్ఎస్ నా యకులు గ్రామ ప్రజలు, మహిళలు, యు వతులు పాల్గొన్నారు.

## ఉప్పల వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా వాసుదేవ్ పూర్‌లో ఘనంగా ముగ్గుల పోటీలు



**వెలుతురు కడ్తాల్, రంగారెడ్డి జిల్లా జనవరి 14:**
ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, మాజీ మిషన్ భగీరథ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా వాసుదేవ్ పూర్ గ్రామంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మాజీ ఎంపీటీసీ పాత్లావత్ లచ్చిరాం నాయక్, గ్రామ సర్పంచ్ కేతావత్ రమేష్, 5వ వార్డు సభ్యుడు కేతావత్ రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గులతో గ్రామాన్ని కళలతో నింపారు. పోటీల్లో ప్రతిభ చూపిన వారికి నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి పాత్లావత్ వసంతకు, ద్వితీయ బహుమతి కేతావత్ శిరీష టీమ్‌కు అందజేశారు. అలాగే పోటీల్లో పాల్గొన్న అన్ని టీమ్‌లకు ప్రోత్సాహకంగా చీరలను బహుమతిగా అందించారు., 12వ బహుమతి వరకు ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేయడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, మహిళలలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని, గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలు కాపాడటానికి ఇవి దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమం లో పాత్లావత్ సుమన్, వార్డు సభ్యులు రాజు నాయక్, రవి నాయక్, ఇస్లావత్ నీలా(శంకర్), మరియు పాత్లావత్ కమల, ఎర్ర ముత్యాలమ్మ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కి ఓటు వేస్తేనే సమస్యల పరిష్కారం

- కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేయని పని చేసి చూపించాం
- స్లాట్టర్ హౌస్ తొలగింపులో ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 14:**
బీజేపీ కి ఓటేస్తే నే సమస్యలు పరిష్కారం అవుతాయని, ప్రజలకు మంచి జరుగుతోందని చెప్పడానికి ఆదిలాబాద్ లో పలు సమస్యల పరిష్కారామే ఉదాహరణలు అని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఆదిలాబాద్ ప్రజలు ఎదురు చూస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జ్, అండర్ బ్రిడ్జి నిర్మాణం, పట్టణంలో తోపుడు బండ్ల తొలగింపుతో పాటు కచ్ కంటి గ్రామానికి కి వెళ్లే దారిలో ఉన్న స్లాటర్ హౌస్ తొలగింపు కార్యక్రమాలే దీనికి నిదర్శనమని అన్నారు. ఆదిలాబాద్ పట్టణ ప్రజలు గత కొన్నేళ్లుగా స్లాటర్ హౌస్ దుర్వాసన తో ఇబ్బంది పడుతున్న సమస్య పరిష్కారానికి బుధవారం స్లాటర్ హౌస్ తొలగింపు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దగ్గరుండి పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర మాట్లాడుతూ... గత 30 ఏళ్లుగా స్లాటర్ హౌస్ తొలగింపు కోసం గతంలో ఉన్న కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే లను, మున్సిపల్ చైర్మన్ లను స్థానిక ప్రజలు ఎన్నిసార్లు విన్నవించినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. కానీ బీజేపీ ఎమ్మెల్యే ను గెలిపించినందుకు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈ స్లాటర్ హౌస్ తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఈ సమస్యకు పరిష్కార మార్గం చూపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు దయాకర్ .చారి. రాము. ధోని జ్యోతి. నరేష్ . కృష్ణ .మున్సిపల్ అధికారులు ఉన్నారు



## ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో రూ.2 కోట్లతో వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 14:**
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో రూ.2 కోట్ల నిధులతో చేపట్టనున్న వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కార్యక్రమాలకు బుధవారం నాడు ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ శంకుస్థాపన చేశారు. ఈ నిధులతో వ్యవసాయ మార్కెట్‌లో నూతన భవనం నిర్మాణం, మరుగుదొడ్ల ఏర్పాటు, ప్రహరీ గోడ మరమ్మతులు, అలాగే వాణిజ్య సముదాయం నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని రైతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మకర జ్యోతి దర్శనం మహాభాగ్యం

- అయ్యప్ప ఆలయంలో ఎమ్మెల్యే దంపతుల పూజలు





**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 14:**
శ్రీ అయ్యప్ప స్వామి సాక్షాత్ మకర జ్యోతి రూపంలో దర్శనం ఇవ్వడం, ఆ మకర జ్యోతిని మనం దర్శించుకోవడం మహా భాగ్యమని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. అయ్యప్ప దీక్ష భక్తుల కోసం దర్శనమిచ్చే మకర జ్యోతి దర్శనాన్ని అయ్యప్ప స్వామి ఆలయంలో ఎమ్మెల్యే బుధవారం తిలకించారు. ముందుగా ఎమ్మెల్యే దంపతులు అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్క్రీన్ లో శబరిమలలో దర్శనమిచ్చే మకర జ్యోతిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష అంటే ఎంతో కఠోరమైన దీక్ష అని పేర్కొన్నారు. అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలు ప్రజలపై ఉండాలని వేడుకున్నామన్నారు.

## బోగి వేడుక @ నారాయణి మెగా షాపింగ్ మాల్

**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 14 :**




నారాయణ్ ఖేడ్ పట్టణంలోని ప్రముఖ వస్త్ర వ్యాపార దిగ్గజం నారాయణ మెగా షాపింగ్ మాల్ బసవేశ్వర చౌక్ బ్రాంచ్ లో సంక్రాంతి పండుగ పురస్కరించు కొని బుధవారం భోగి మంటలు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భోగి షాపింగ్ మాల్ ముందు బోగి మంటలు ఏర్పాటు చేసి,కుండలో పాలు పోసి నవధాన్యాలతో కాచి భూమాతకు అర్పించారు. సంక్రాంతి వేడుకలు పురస్కరించుకొని వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు రైతులకు తమ కొత్త పంటలు చేతికి రావడం, సిరిసంపదతో ప్రతి ఒక్కరు తులతూగాలని ప్రజలందరూ పండుగను ఆనందంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో షాపింగ్ మాల్ ఓనర్ చిప్ప అనంతం ఢ బ్రదర్స్, షాపింగ్ మాల్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ధనుర్మాస ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్







**కేసముద్రం వెలుతురు జనవరి 14:**
శ్రీ భూ నీలా సమేత వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో నిర్వహించిన ధనుర్మాస ఉత్సవాలలో నేడు శ్రీగోదా రంగనాథ స్వాముల కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహబాద్ శాసన సభ్యులు డా" భూక్యా మురళీనాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ బండారు వెంకన్న, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్,మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్,సతీష్,దేవస్థాన ధర్మకర్తలు వోలం రాజేశ్వర్ రావు,కృష్ణమూర్తి,చిదురాల వసంతరావు,తేరాల సమ్మయ్య కళ్యాణం లో దేవస్థాన అధ్యక్షులు వోలంమురళీ కోశాధికారి కోయగూరి యాకూబ్ రెడ్డి,సెక్రటరీ బచ్చు పరమేశ్వర్ ,బాణాల నాగరాజు శ్రీరాం సంతోష్ పోకల శ్రీనివాస్,కల్లెం శ్రీనివాస్ రెడ్డి, సామ సుధాకర్ రెడ్డి,తరాల వీరేష్ యాదవ్, కత్తెరసాల శ్రీనివాస్, కాటం రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి వేడుకల్లో గడి వీధిలో ఘనంగా ముగ్గుల పోటీలు

**జహీరాబాద్ వెలుతురు జనవరి 14:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని గడి వీధిలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని రాణా ప్రతాప్ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ సంస్కృతి పరిరక్షణే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, గడి వీధికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గులతో తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు. ప్రతి ఇంటి ముందు వేసిన ఆకర్షణీయ ముగ్గులు సంక్రాంతి సంబరాలకు మరింత శోభను చేకూర్చాయి. ఈ ముగ్గుల పోటీలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి, సుధాకర్, పాండు యాదవ్, పవన్, విక్రమ్, శ్రీనివాస్ తిలకించి మహిళలను ప్రోత్సహించారు. మహిళలు సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా ముగ్గులు వేయడం అభినందనీయమని





వారు పేర్కొన్నారు. పోటీల అనంతరం ఉత్తమ ముగ్గులు వేసిన వారిని ఎంపిక చేసి మొదటి, రెండో, మూడో బహుమతులను అతిథుల చేతుల మీదుగా అందజేశారు. బహుమతులు అందుకున్న మహిళలు ఆనందం వ్యక్తం చేయగా, కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ యూత్ సభ్యులు మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను కొనసాగిస్తూ యువతతో పాటు మహిళలను భాగస్వాములుగా చేస్తామని తెలిపారు. గడి వీధిలో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలు సంక్రాంతి పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# శాలివాహన సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ





**నల్గొండ జనవరి 14 (వెలుతురు):**

తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం నల్లగొండ జిల్లా 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం ఘనంగా ఆవిష్కరించారు.జిల్లా హాస్పిటల్ మార్కెటింగ్ అధ్యక్షులు ఎరుకొండ నాగరాజు,నల్లగొండ జిల్లా కేంద్రంలోని రాజలింగం ఫైనాన్స్,మాస్ కాంప్లెక్స్ వద్ద జిల్లా క్యాలెండర్ ఇన్‌చార్జ్ నిమ్మనగోటి శ్యాం ప్రసాద్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగం మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లాను ముందంజలో నిలుపాలపని కోరారు.అలాగే రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం మాట్లాడుతూ,ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించి మట్టి పాత్రలు,కుండల వాడకాన్ని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. మానవ నాగరికతకు కుమ్మరి తొలి మెట్టు, కుండ ఆయువు పట్టుగా నిలిచింది అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షులు కంభంపాటి సత్యనారాయణ,నల్లగొండ జిల్లా కన్వీనర్ రాధారపు భిక్షపతి,కో-కన్వీనర్ గంగాధర్ వెంకటేశ్వర్లు,జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి రమేష్,చిట్టిమల్ల దశరథ, నిదానంపల్లె వెంకటస్వామి,కంచర్ల రాము,బత్తుల కృష్ణయ్య, కంభంపాటి సతీష్,చిట్టిమల్లఆంజనేయులు, నిమ్మగోటి సత్తయ్య, ఆరూరి బాల నరసయ్య,ఆమంచి వెంకటేశ్వర్లు,ఆమంచి శ్రీనివాస్,యువత విభాగం జిల్లా కన్వీనర్ ఏరుకొండ హరి,ఉద్యోగ విభాగం జిల్లా కన్వీనర్ శాతరాజుపల్లి రాము,నాగార్జునసాగర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఎలిజాల వెంకన్న,మునుగోడు నియోజకవర్గం ఇన్‌చార్జ్ సిలువేరు సత్తయ్య,తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ఈసీ మెంబర్ ఎర్ర ప్రకాష్,నార్కట్‌పల్లి మండల అధ్యక్షులు మిడిదొడ్డి రాజు,ప్రధాన కార్యదర్శి మాసంపల్లి సైదులు,కోశాధికారి బొడ్డుపల్లి శంకర్,మునుగోడు మండలం యూత్ కన్వీనర్ ఏడుకొండ రవితేజ,బండారు అంజయ్య,జిల్లా మార్కెటింగ్ జిల్లా అధ్యక్షులు ఏరుకొండ నాగరాజు,ఆమంచి మధు,ఆమంచి రవి,ఎర్ర సైదులు,ఎర్ర అంజయ్య,ఎర్ర ప్రకాష్,మునుగోడు మండల నాయకులు,వివిధ గ్రామాల కుమ్మరి కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీల విజేతలకు బహుమతి ప్రధానం



**గుండాల, జనవరి 14 (వెలుతురు):**

గుండాల మండలంలోని వెల్మజాల గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో గుంటిపల్లి కుమారస్వామి సహకారంతో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సంక్రాంతి ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు.ఈ పోటీలను స్థానిక సర్పంచ్ కురిమిళ్ళ కవిత శ్రీను స్వయంగా తిలకించారు.గ్రామ మహిళలు ఉత్సాహంగా పాల్గొన్న ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు నగదు బహుమతులు అందజేశారు.మొదటి విజేతకు రూ.1500,రెండో విజేతకు రూ.1000,మూడో విజేతకు రూ.500 నగదును సర్పంచ్ కురిమిళ్ళ కవిత శ్రీను, ఉపసర్పంచ్ కచ్చిగళ్ళ మహేందర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కురిమిళ్ళ కవిత శ్రీను మాట్లాడుతూ,సంక్రాంతి పండుగ గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే గొప్ప పండుగ అని పేర్కొన్నారు.పోటీల్లో పాల్గొన్న మహిళా సోదరీమణులకు,గ్రామ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టి.శరత్ బాబు,ఎస్.నరసింహ,పేరపు నాగరాజు, కోల శ్రీకాంత్, మహేష్ నరేముల బాలస్వామి, కురిమిళ్ళ నవీన్‌తో పాటు గ్రామ పెద్దలు,మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## వెల్మజాల గ్రామ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ కురిమిళ్ళ కవిత శ్రీను



**గుండాల, జనవరి 13 (వెలుతురు):**

తెలుగు ప్రజల ఆత్మీయ పండుగ మకర సంక్రాంతిని పురస్కరించుకుని గుండాల మండలంలోని వెల్మజాల గ్రామ సర్పంచ్ కురిమిళ్ళ కవిత శ్రీను గ్రామ ప్రజలకు,రైతు సోదరులకు హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,భోగి, సంక్రాంతి,కనుమ పండుగలు ప్రతి ఇంటిని పాడిపంటలతో, సిరిసంపదలతో నింపాలని ఆకాంక్షించారు.రైతుల కష్టం ఫలించి, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని తన ఆకాంక్షగా తెలిపారు.వెల్మజాల గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.ప్రజలందరూ ఈ పండుగను కుటుంబ సభ్యులు, మిత్రులతో కలిసి ఆనందంగా, భద్రంగా జరుపుకోవాలని ఆమె ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ పాలనలో అల్లాడిపోతున్న రైతులు

- యూరియా లేదు, రైతు బంధు లేదు
- జూటా, లూటీ సర్కార్‌గా మారినా రేవంత్ సర్కార్...
- జర్నలిస్టుల అరెస్టులతో ప్రజాస్వామ్యంపై దాడి....
- జహీరాబాద్‌లో మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు...



**జహీరాబాద్ వెలుతురు జన్మదిన 14:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌తో పాటు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా ప్రజలందరికీ వారు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తలిపిన, అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పాలనలో నిజమైన క్రాంతి రావాలని ఆకాంక్షిస్తున్నామని, కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్రంలో రైతులకు అవసరమైన యూరియా కూడా సకాలంలో అందడం లేదని విమర్శించారు. రైతుల రుణమాఫీ పూర్తిగా చేయకపోగా, వారి అప్పుల మీద కాంగ్రెస్ ప్రభుత్వం పడుతోందని ఆరోపించారు. రైతు బంధు పథకం ఇప్పటివరకు అమలు చేయలేదని, రుణమాఫీ కూడా సగమే చేశారని మండిపడ్డారు. ట్రాఫిక్ చలాన్ల పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల బ్యాంకు ఖాతాల నుంచి డబ్బులు ఆటో డెబిట్ చేయిస్తున్నాడని ఆరోపించారు. ఇది సైబర్ నేరగాళ్ల చర్యలతో సమానమని వ్యాఖ్యానించారు.

సైబర్ నేరగాళ్లకు – రేవంత్ రెడ్డికి ఏం తేడా ఉందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం జూటా సర్కార్, లూటీ సర్కార్‌గా మారిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మూడు సంవత్సరాలు గడిచినా, మూడు సంక్రాంతులు వచ్చినా ఇప్పటివరకు ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేయలేదని విమర్శించారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ఓట్ల కోసం చీరలు, రైతు బంధు పంపిణీ చేస్తారని, ప్రస్తుతం ఎన్నికలు లేకపోవడంతో రైతు బంధును పక్కన పెట్టారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. అర్ధరాత్రి జర్నలిస్టులను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. జర్నలిస్టులేమైనా టెర్రరిస్టులా? ఆర్థిక ఉగ్రవాదులా? అని ప్రశ్నించారు. ఓ ఛానల్‌కు చెందిన జర్నలిస్టులను అరెస్ట్ చేయడం తగదని స్పష్టం చేశారు. హైదరాబాద్ సిటీ కమిషనర్ సజ్జనర్ పోలీస్ బుక్ ప్రకారం వ్యవహరించాలని సూచించారు.

ఓ మంత్రి కుమారుడు పట్టపగలే భూములు కబ్జా చేసినా ఇప్పటివరకు కేసు నమోదు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని బయటపెడుతోందని ఆరోపించారు. కోర్టు సెలవుల్లో హైడ్రా కూల్చివేతలు, అర్ధరాత్రి పోలీసుల దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. జర్నలిస్టుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని, అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని హరీష్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పులిపలుపుల గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో భోగి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు

**మునుగోడు జనవరి-14 వెలుతురు:**

మునుగోడు మండలంలో పులిపలుపుల గ్రామంలో భోగి పండుగ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఖమ్మంపాటి జ్యోతి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది పోటీల్లో గ్రామ మహిళలు యువకులు ఆడపడుచులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు రంగుల ముగ్గులు గొబ్బెమ్మలతో సంక్రాంతి పండుగ ఒకరోజు ముందుగా పండగ వాతావరణం కోలహాలంగా మారింది యువత ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ పోటీలో ముఖ్యఅతిథిగా సర్పంచ్ మాట్లాడుతూ ముగ్గుల పోటీలతో పులిపలుపులకు సంక్రాంతి పండుగ ముందుగానే వచ్చింది గ్రామంలో అన్ని వర్గాల ప్రజలను మమేకం చేస్తూ పండుగ సంబరాన్ని ఉత్సాహంగా జరుపుకుంటూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని గ్రామ ప్రజలందరికీ ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో



ఉప సర్పంచ్ పందుల అంజయ్య వార్డు నెంబర్లు బోలుగూరి శంకరయ్య,రమాదేవి సాలయ్య,ఖమ్మంపాటి రాము,కాగిత కవిత వెంకన్న,గోలి లింగస్వామి, సీనియర్ నాయకులు బోలుగూరి నరసింహ,డాక్టర్ ఖమ్మంపాటి సత్యనారాయణ,కొంపెల్లి వెంకటేష్ గ్రామ యువకులు ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోగి,సంక్రాతి శుభాకాంక్షలు తెల్పిన మార్కెటింగ్ జిల్లా అధ్యక్షులు ఏరుకొండ నాగరాజు



**మునుగోడు జనవరి 14 వెలుతురు:** మునుగోడు మండలం కేంద్రం లో ఏర్పాటు చేసిన సమావేశంలో అందరు బోగి సంతోషాలతో ఉండాలి అని ప్రజలు సుబిక్షశీగా ఉండాలి అని జిల్లా హాస్పిటల్ మార్కెటింగ్ అధ్యక్షులు ఎరుకొండ నాగరాజు అందరికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పి ఆర్ ఓ లు, మరియు ఆర్ ఏం పి లు తదితరులు పాల్గొనటం జరిగింది




## బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏలూరు కుమారస్వామి జ్ఞాపకార్థంగా వాలీబాల్ టోర్నమెంట్



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 14:**
మునిపంపుల గ్రామంలో బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏలూరి కుమారస్వామి జ్ఞాపకార్థం బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి వాలీబాల్ టోర్నమెంట్ ని ప్రారంభించడం జరిగింది. వారు మాట్లాడుతూ యువత అన్ని రంగాలలో ముందు ఉండి క్రీడలలో రాష్ట్ర జాతీయ స్థాయిలలో రాణించి గ్రామానికి మన రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని అలాగే మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించినటు వంటి ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం లో పార్లమెంట్ స్థాయిలలో క్రీడా మహోత్సవాల్ని నిర్వహించడం జరుగుతుంది. ఇందులో కబడ్డీ క్రికెట్ వాలీబాల్ కోకో పోటీలలో భాగ్య స్వాములు అయ్యి నియోజకవర్గ పార్లమెంట్ జాతీయ స్థాయిలో పాలుపంచుకొని ఈ మహోత్సవాన్ని కూడా విజయవంతం చేయాలని యువతకి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య. మునిపంపుల మాజీ సర్పంచ్ బిజెపి సీనియర్ నాయకులు కట్ట యాదయ్య, సభా అధ్యక్షులు సుదీర్, ప్రభాకర్ చారి, రామ్ లక్ష్మయ్య, శ్యాంసుందర్, సురుగూ జంగీర్, సద్దల వెంకట్, రామ లక్ష్మయా, మిర్యాల శ్రీధర్, చింత రమేష్, రావుల నవీన్, ఏలూరు సాయి, బంటి భాను, రాజశేఖర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణంలో పాల్గొన్న సర్పంచ్ ఉపేంద్ర రవీందర్ రెడ్డి దంపతులు

**- ఘనంగా సిరిపురంలో గోదాదేవి కళ్యాణం**



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 14:**
మండలంలోని సిరిపురం గ్రామంలో శ్రీ రాముల వారి ఆలయంలో ధనుర్మాసం భోగి సందర్భంగా బుధవారం గోదాదేవి కల్యాణ మహోత్సవం గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామివారికి గోషిక సంధ్య సత్యనారాయణ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. గోదాదేవి అమ్మవారిని వందలాది మంది భక్తులు మేళతాళ మంగళవాయిద్యాల నడుమ వేద పండితుల మంత్రోచ్ఛారణలతో కల్యాణ మండపం వద్దకు తోడ్కొని వచ్చారు. వివిధ రకాల ఫలపుష్పాలతో కల్యాణ వేదికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముదుదుడ్ల అనూష రమేష్, వార్డు సభ్యులు జెల్ల సూర్యకళ, గాదె శంకరయ్య, కూనూరు రమేష్, పున్న వెంకటేష్, పగుడాల లక్ష్మి, మోటె స్వామి, కంకల అర్చన, కట్ట భానుశ్రీ, గాదె యాదయ్య, గుంటోజు కృష్ణమాచారి, సంగిశెట్టి మహేష్, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బండ కొత్తపల్లిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**- యువతలో క్రీడా స్ఫూర్తి నింపిన బండ కొత్తపల్లి క్రికెట్ పోటీలు**





**గుండాల, జనవరి 14 (వెలుతురు):**
గుండాల మండలంలోని బండ కొత్తపల్లి గ్రామంలో ఐకెపి సెంటర్ వద్ద క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించిన. గ్రామ సర్పంచ్ గద్వాల ఉపేందర్ ఈ క్రీడా పోటీలను ప్రారంభించి, యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకొని క్రికెట్ పోటీలతో పాటు సంక్రాంతి రోజున కబడ్డీ పోటీలు కూడా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామ యువత, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని సర్పంచ్ కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు బొబ్బల సోమిరెడ్డి, బండ సునీల్ రెడ్డి, కొమ్మారెడ్డి జైపాల్ రెడ్డి, కొమ్మారెడ్డి గోపాల్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే క్రీడాకారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు గ్రామ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

### కీ.శే. చెనగోని కాటంరాజు గౌడ్, కీ.శే.లు వడ్డేపల్లి సుధాకర్ జ్ఞాపకార్థం వాలీబాల్ టోర్నమెంట్



**మునుగోడు వెలుతురు జనవరి 14:**
కిష్టాపురం గ్రామంలో కీ.శే. చెనగోని కాటంరాజు గౌడ్, కీ.శే.లు వడ్డేపల్లి సుధాకర్ జ్ఞాపకార్థం వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. దీనికి దాతగా కాంగ్రెస్ పార్టీ మునుగోడు మండల పార్టీ మాజీ అధ్యక్షుడు సురిగి నరసింహా గౌడ్ 5000/. రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బొమ్మకంటి అశోక్ చెన్నగోని సైదులు ఉమ్మెంతల సాగర్ మారగోని చంద్రరాం ఉమ్మెంతల కృష్ణ బిగి రాజు ఉమ్మెంతల సాయికిరణ్ ఆరూరి కృష్ణ ఆకుల శంకర్ బొంగు లింగస్వామి మహేపాల్ రెడ్డీ తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలు నిర్వహించిన 6వ వార్డు మెంబర్ బాకరం జనార్ధన్





**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 14:**
నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో 6వ వార్డు లో సంక్రాంతి సంబరాల్లో బాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించిన వార్డు సభ్యులు బకరాం జనార్ధన్ ముఖ్య అతిథులు లుగా సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ హాజరయ్యారు వారు మాట్లాడుతూ మహిళా సోదరీమణులకి బోగి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి ఈ ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి హన్సిక కు రెండువేల ఒక్కరూపాయిలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సామ శిరీష ప్రవీణ్ వార్డు సభ్యులు పర్రేపాటి సైదులు మంద ఉమా గిరి జిల్లా మహేష్ అమానగంటి ఐలయ్య బషీర్ సిపిఎం నాయకులు బయ్యన్న వాజిద్ రాజేష్ కులపెద్ద మెతరి లింగాల వేణుగోపాల్ మంద గోపాల్ వడ్డేపల్లి నాగరాజు దేవేందర్ మంద జానీ మంద మహేష్ కార్తీక్ మంద ఎల్లయ్య పెద్ద మాల మదాసు నరేష్ తదితరులు పాల్గొన్నారు

## నల్లగొండకు కార్పొరేషన్ హోదా కల్పిస్తూ అధికారిక గెజిట్ విడుదల..




**నల్లగొండ వెలుతురు జనవరి 14:**
పాలన పరంగా నల్లగొండకు ఎక్కువ అధికారాలు, విస్తృత పరిధి. అభివృద్ధి నిధులు పెరగనున్నాయి రాష్ట్ర, కేంద్ర పథకాలు నేరుగా అందే అవకాశం. కొత్త వార్డుల పునర్వ్యవస్థీకరణ అవకాశం. మేయర్,డిప్యూటీ మేయర్ వ్యవస్థ అమలులోకి రానుంది. కమిషనర్ స్థాయి అధికారుల ద్వారా పాలన మరింత బలపాటు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, స్ట్రీట్ లైట్స్ వంటి మౌలిక వసతుల అభివృద్ధి వేగవంతం. పట్టణ ప్రణాళిక, టౌన్ ప్లానింగ్‌లో కార్పొరేషన్ నిబంధనలు అమలు. ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ విధానాల్లో మార్పులు వచ్చే అవకాశం.

# హుస్నాబాద్ ప్రజలకు భోగి మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

**- హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు పై కైట్ ఫెస్టివల్ లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్**

**- స్థానిక నాయకులతో కలిసి గాలి పటాలు ఎగురవేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**



హుస్నాబాద్ వెలుతురు జనవరి 14:
హుస్నాబాద్ ప్రజలకు భోగి మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు నిన్న హైదరాబాద్ లోని పెరేడ్ గ్రౌండ్ లో కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ జరిగింది.. 40 దేశాలు పాల్గొన్నాయి..వందల మంది కైట్ ప్లేయర్స్ వచ్చారు.. 1200 స్వీట్లు,పిండి వంటల స్టాల్ ఏర్పాటు చేశారు.. వచ్చే ఏడాది లోపు హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు టూరిజం స్పాట్ గా మార్చుకుంటాం.. వచ్చే సంక్రాంతి కి ఇక్కడ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ ఏర్పాటు చేసుకుందాం .. మహా సముద్రం గండి ,సర్దార్ పాపన్న గుట్టలు , భైరవ స్వామి గుడి , అర్బన్ పార్క్ , రాయికల్ వాటర్ ఫాల్స్ , ఎల్లమ్మ చెరువు, ఎల్లమ్మ ఆలయం, పొట్లపల్లి రాజరాజేశ్వర స్వామి ఆలయం , కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయం ,గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్ట్ తో హుస్నాబాద్ టూరిజం,ఉపాధి , విద్య, అన్ని రకాలుగా అభివృద్ధి జరుగుతుంది.. రంగురంగుల ముగ్గులు గొబ్బెమ్మలతో కుటుంబ సభ్యులతో కలిసి సంక్రాంతి పండగ జరుపుకోవాలి..

# గ్రామీణ ప్రతిభకు ప్రోత్సాహంగా రేఖ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి కబడ్డీ టోర్నమెంట్

**తుంగతుర్తి నియోజకవర్గం ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, కాంగ్రెస్ నాయకులకు మరియు కార్యకర్తలకు సంక్రాతి శుభాకాంక్షలు**

**రేఖ బోయలపల్లి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు**



**అడివెంల వెలుతురు జనవరి 14:**
సంక్రాంతి పండుగ శుభసందర్భంగా, స్వగ్రామం అడివెంలలో రేఖ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూనియర్ మరియు సీనియర్ కబడ్డీ పోటీలను గర్వంగా నిర్వహించాము. గ్రాస్‌రూట్ స్థాయిలోని గ్రామీణ ప్రతిభను ప్రోత్సహించడం ఎంతో ఆనందాన్ని కలిగించింది. నిజమైన క్రీడాస్ఫూర్తి, ఐక్యతతో నిండిన వాతావరణంలో ఈ కార్యక్రమం పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచింది. క్రీడల ద్వారా సంస్కృతి, సమూహ ఐక్యత, సామూహిక ఆనందాన్ని ప్రతిబింబించిందే ఈ సంక్రాంతి కబడ్డీ పోటీలు. 2019లో రేఖ చారిటబుల్ ఫౌండేషన్ స్థాపించిన నాటి నుంచి, స్థానిక ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం, మన సాంస్కృతిక విలువలను కాపాడటం, గ్రామీణ యువతకు తమ ప్రతిభను ప్రదర్శించే వేదికలను అందించడం మా ప్రధాన లక్ష్యంగా కొనసాగుతోంది. ఈ కబడ్డీ టోర్నమెంట్ ఆ లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచింది.మన సంస్కృతిని ముందుకు తీసుకెళ్లుతూ, గ్రామ స్థాయి ప్రతిభకు ఆత్మవిశ్వాసం, అవకాశాలను అందించింది. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడం అనేది కేవలం పోటీ మాత్రమే కాదు, అది వ్యక్తిత్వ నిర్మాణం, క్రమశిక్షణ, మన మూలాలపై గర్వాన్ని పెంపొందించే శక్తివంతమైన మార్గం. ఈ కార్యక్రమలో పాల్గొని విజయవంతం చేసిన గ్రామ పంచాయతీ పెద్దలకు గ్రామస్తులకు క్రీడాకారులకు ఎంపైర్లకు కృతజ్ఞతలు మరియు సంక్రాతి శుభాకాంక్షలు తెలిపిన రేఖ బోయలపల్లి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు





పాత బాధలు తొలగి, కొత్త ఆశలు వికసించి
ప్రతి జీవితంలో శాంతి, ఆరోగ్యం, సమృద్ధి
కుటుంబ సమైక్యతతో సుఖసంతోషాలు నిండాలని
హృదయపూర్వక శుభాకాంక్షలు.
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారికి
టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారికి
మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి
మునుగోడు శాసన సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారికి
మహిళా కాంగ్రెస్ & కాంగ్రెస్ కార్యకర్తలకు
సంక్రాంతి – కనుమ
శుభాకాంక్షలు
All India Mahila Congress
డా॥ రేఖ బోయలపల్లి
తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు
/Rekha_Boyalapalli

# హాస్యం చుట్టూ తిరిగిన కథ అనగనగా ఒకరాజు

## సంక్రాంతికి నవ్వులు పండించిన నవీన్ పోలిశెట్టి




నేటి యువ కథానాయకుల్లో వినోదానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నారు నవీన్ పొలిశెట్టి. ఈ సంక్రాంతికి అలాంటి వినోదాన్ని పంచడానికి 'అనగనగా ఒకరాజుఅంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. గౌరవపురం జమీందార్ గోపరాజు మనవడే రాజు (నవీన్ పొలిశెట్టి). వారసత్వంగా జమీందార్ మనవడు అనే పేరు తప్ప, తాత సంపాదించిన ఆస్తులేమీ మిగలకపోవడంతో ఆర్థిక కష్టాలతో సతమతమవుతూ, పగటి కలలు కంటూ గడుపుతుంటాడు. బాగా డబ్బున్న కుటుంబానికి చెందిన అమ్మాయిని పెళ్లి చేసుకుంటే జీవితంలో స్థిరపడిపోవచ్చనే నిర్ణయానికొస్తాడు. చారులత (మీనాక్షి చౌదరి)ని చూశాక ఆమే తన రాణి అయితే కష్టాలన్నీ గట్టెక్కేయొచ్చని భావించి, ఆమె మనసుని గెలచుకోవాలని రంగంలోకి దిగుతాడు. మరి చారులత మనసుని ఎలా గెలిచాడు?ఆమె జీవితంలోకి వచ్చాక రాజు కష్టాలు తొలగిపోయాయా? రాజు రాజకీయాల్లోకి అడుగు పెట్టాల్సిన అవసరం ఎందుకొచ్చింది? తదితర విషయాల్ని తెరపై హృద్యంగా చిత్రీకరించారు. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన ఒక పల్లెటూరి కథ ఇది. కథ, కథనం, పాత్రలు... ఇలా ప్రతిదీ ఇదివరకటి సినిమాల్లో చూసిన అనుభూతినే కలిగిస్తాయి. అయినా సరే, రాజు పాత్ర చేసే హంగామా నవ్విస్తుంది. కథానాయకుడు నవీన్ పొలిశెట్టి తన మార్క్ టైమింగ్‌ని ప్రదర్శిస్తూ, వన్ మేన్ షోలా సినిమాని ముందుకు నడిపించాడు. సంభాషణలు ఈ సినిమాకి ప్రధానబలం. తన దగ్గరికి సాయం కోసం వచ్చే జనాల కష్టాల్ని వింటూ రాజు పడే అగచాట్లతో సినిమా ముందుకు సాగుతుంది. ఆ సన్నివేశాలన్నీ సాదాసీదాగా అనిపిస్తాయి. పెళ్లిలో శపథం, డబ్బున్న అమ్మాయిల కోసం రాజు చేసే ప్రయత్నాలు, ఆపరేషన్ చారులత ఎపిసోడ్స్ మొదలయ్యాకే అసలు సినిమా మొదలవుతుంది. భీమవరం బాల్మ, రాజుగారి పెళ్లిరో పాటలు సినిమాకి మరింత ఊపుని తీసుకొస్తాయి. ఆ రెండు పాటల చిత్రీకరణ కూడా ఆకట్టుకుంటుంది. చారులత మనసుని గెలిచేందుకు రాజు తన గ్యాంగ్‌తో కలిసి చేసే విన్యాసాలు బాగా నవ్విస్తాయి. విరామ సన్నివేశాలకు ముందు కథలో మలుపు ఆకట్టుకుంటుంది. ద్వితీయార్ధంలో కథ పూర్తిగా ఓ కొత్త మలుపుని తీసుకుంటూ, గ్రామ రాజకీయాల నేపథ్యాన్ని ఆవిష్కరిస్తుంది. ప్రథమార్ధంలో రాజు డబ్బు కోసం పెద్దింటి అమ్మాయిని పెళ్లి చేసుకోవాలని నిర్ణయించినట్టే, ద్వితీయార్ధం కథలోనూ రాజు ఓ ఎత్తుగడ వేస్తాడు. అదే ఈ సినిమాకి కీలకం. ఎన్నికల ప్రచారం, ఊరి జనాన్ని నమ్మించేందుకు కథానాయకుడు పడే అగచాట్ల నేపథ్యం బాగా నవ్విస్తుంది. హీరో స్నేహితులు ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ, అది చూసి ఊరి జనాల ప్రతిస్పందన ఇలా సందర్భోచితంగా మంచి హాస్యం పండుతుంది. సోషల్ మీడియా క్యాంపెయిన్, ఎన్నికల హంగామా సాధారణంగానే అనిపించినా, పతాక సన్నివేశాల్లో భావోద్వేగాలు ఆకట్టుకుంటాయి. భార్యాభర్తల మధ్య సంభాషణలు ఒకింత సెంటిమెంట్‌ని పండిస్తాయి. కథ, కథనాల విషయంలో అంచనాలేమీ పెట్టుకోకుండా, సరదాగా కాలక్షేపాన్ని ఆశించి వెళ్లిన ప్రేక్షకులకు తప్పకుండా సంతృప్తినిస్తుందీ చిత్రం. నవీన్ పొలిశెట్టి వన్ మేన్ షోలా ఉంటుంది ఈ సినిమా. ప్రతీ సన్నివేశంలోనూ తెరపై కనిపిస్తూ, నాన్ స్టాప్‌గా సంభాషణలు చెబుతూ అల్లరి చేస్తుంటాడు. చారులత పాత్రలో మీనాక్షి చౌదరి ఆకట్టుకుంటుంది. ఆమెకి ఇందులో ప్రాధాన్యమున్న పాత్రే దక్కింది. ముఖ్యంగా ద్వితీయార్ధంలో ఎక్కువ సన్నివేశాల్లో కనిపించింది. హీరో గ్యాంగ్‌లో కనిపించే చమ్మక్ చంద్ర, మహేశ్, బుల్లిరాజుగా సుపరిచితమైన మాస్టర్ రేవంత్ అక్కడక్కడా నవ్వించారు. రావు రమేశ్ పాత్ర ఆకట్టుకుంటుంది. ప్రథమార్ధంలో ఓ కొత్త చిట్టి కనిపించి ప్రేక్షకుల్ని సర్‌ప్రైజ్ చేసింది. మిక్కీ జె.మేయర్ పాటలు, నేపథ్య సంగీతంతో సినిమాపై గట్టి ప్రభావమే చూపించారు. కథ, కథనాల కంటే సంభాషణల రచనే ఈ సినిమాకి ప్రధానబలం. బలమైన కథ లేదనే విషయం బయట పడకుండా, హాస్యం పండించేందుకు రచయితలు ప్రయత్నించారు.

## అసలైన పండగలా మా సినిమా

### అనగనగా ఒకరాజుపై నవీన్ పోలిశెట్టి



'సంక్రాంతి' పండుగలోని ఎనర్జీ అంతా 'అనగనగా ఒక రాజు' సినిమాలో ఉంటుంది. ఒత్తిడిని దూరం చేసి, హాయిగా నవ్వించే సినిమా ఇది. ఫ్యామిలీ అంతా హాయిగా కలిసి చూసే పర్‌ఫెక్ట్ పండుగ సినిమా అనమాట. బుకింగ్స్ చాలా బావున్నాయి. మిమ్మల్ని తప్పకుండా అలరించే సినిమా అవుతుంది.' అని హీరో నవీన్ పొలిశెట్టి చెప్పారు. ఆయన కథానాయకుడిగా రూపొందిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'అనగనగా ఒక రాజు'. మీనాక్షి చౌదరి కథానాయిక. మారి దర్శకుడు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు. ఈ నెల 14న సంక్రాంతి కానుకగా సినిమా విడుదల అయ్యింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో జరిగిన సినిమా ప్రీరిలీజ్ ప్రెస్‌మీట్‌లో నవీన్ పొలిశెట్టి మాట్లాడారు. తామంతా ఇష్టంతో కష్టపడి చేసిన సినిమా ఇదని, సినిమా చూస్తున్నంతసేపూ నవ్వుతూనే ఉంటారనీ, మీ స్పందన కోసం ఎదురుచూస్తున్నామని కథానాయిక మీనాక్షి చౌదరి అన్నారు. బాధలన్నింటినీ మరపించి, రెండున్నర గంటలపాటు హాయిగా నవ్వించే పర్‌ఫెక్ట్ సంక్రాంతి చిత్రమిదని డైరెక్టర్ మారి నమ్మకంగా చెప్పారు. 'ఇదో గోదావరి నేపథ్యంతో కూడిన అందమైన కథ. నవీన్ శైలిలో సరదాగా ఉంటుంది. సినిమా ఎంత నవ్విస్తుందో, చివర్లో అంత ఎమోషన్‌కి గురిచేస్తుంది. ఈ గ్రామీణ చిత్రంలో చిన్న పొలిటికల్ సెటైర్ కూడా ఉంటుంది. అన్ని అంశాలతో కూడిన అసలైన పండుగ సినిమా ఇది.' అని నిర్మాత సూర్యదేవర నాగవంశీ పేర్కొన్నారు. ఇంకా బాలనటుడు రేవంత్ కూడా మాట్లాడారు.

## పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విశ్వప్రసాద్‌తో పవన్ భేటీ

### తదుపరి ప్రాజెక్ట్ కోసమే అన్న ఊహాగానాలు

సంక్రాంతి పండుగ వేళ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ అందింది. భోగి పండుగ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, సరికొత్త ఆరంభాలకు నాంది పలుకుతూ పవన్ కళ్యాణ్ తన భవిష్యత్తు చిత్రాలపై దృష్టి సారించినట్లు సమాచారం. ఇందులో భాగంగానే ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టి.జి. విశ్వప్రసాద్‌తో పవన్ కళ్యాణ్ ఈరోజు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. గతంలో వీరి మధ్య జరిగిన ప్రాథమిక చర్చలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో రాబోయే భారీ ప్రాజెక్టుల గురించి ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా 'పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్' భాగస్వామ్యంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించబోయే చిత్రాలకు సంబంధించి ఈ చర్చలు జరిగినట్లు సమాచారం. రాజకీయ బాధ్యతలతో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, తన కోసం ఎదురుచూస్తున్న నిర్మాతలు, అభిమానుల కోసం తన సినీ కమిట్‌మెంట్లను వేగవంతం చేయాలని పవన్ భావిస్తున్నారు. ఈ భేటీతో పవన్ కళ్యాణ్ నెక్స్ట్ లైన్-అప్‌పై స్పష్టత రావడంతో మెగా ఫ్యాన్స్‌లో కొత్త ఉత్సాహం నెలకొంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించి మరిన్ని వివరాలు త్వరలోనే వెలువడే అవకాశం ఉంది.



# మన శంకరవరప్రసాద్ కలెక్షన్ల దూకుడు

### రెండ్రోజులకే వందకోట్ల క్లబ్‌లో చేరిక

### కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్న దర్శకుడు

ఈ పండగకు అగ్ర హీరో చిరంజీవి శంకరవరప్రసాద్‌గా సందడి చేస్తూ విజయాన్ని సొంతం చేసుకున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఆయన నటించిన 'మన శంకరవరప్రసాద్ గారు' జనవరి 12న ప్రేక్షకుల ముందుకువచ్చి ఫ్యామిలీ ఆడియన్స్‌ను అలరిస్తోంది. మొదటిరోజు రూ.84 కోట్లు వసూలు చేసిన ఈ సినిమా రెండో రోజూ కూడా బాక్సాఫీస్ వద్ద దూకుడు కొనసాగించింది. తాజాగా దీని రెండు రోజుల కలెక్షన్లను నిర్మాణసంస్థ అధికారికంగా ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా 48 గంటల్లో రూ.120 కోట్లు వసూలు చేసినట్లు తెలుపుతూ పోస్టర్ విడుదల చేసింది. ఈ సినిమా వంద కోట్లు దాటడంపై అనిల్ రావిపూడి ఆనందం వ్యక్తంచేశారు. వరుసగా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన తన ఆరో చిత్రమిదని పేర్కొన్నారు. అసలు సంక్రాంతి ఇప్పటినుంచి మొదలవుతుందని అందరూ ఈ చిత్రాన్ని థియేటర్‌లో చూసి ఆనందించాలని కోరారు. తనకు ఇంతకుమించిన సంక్రాంతి గిఫ్ట్ మరొకటి ఉండదన్నారు. ఇక ప్రముఖ టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్ బుక్‌మై షోలో గంటకు 24 వేల టికెట్స్ అమ్ముడవుతున్నాయని నిర్మాణ సంస్థ పేర్కొంది. ఈ పండగకు బ్లాక్‌బస్టర్ హిట్ సొంతం చేసుకున్న చిత్రమిదని ప్రపంచవ్యాప్తంగా మంచి ఆదరణ లభిస్తుందన్నారు. 'మన శంకరవరప్రసాద్ గారు' విజయం సాధించడంతో చిత్రబృందం తాజాగా సక్సెస్ మీట్ నిర్వహించింది. 25 రోజుల్లో స్క్రిప్ట్ పూర్తి చేసినట్లు అనిల్‌రావిపూడి తెలిపారు. ఛాలెంజ్‌గా తీసుకుని సినిమాను పూర్తి చేసినట్లు చెప్పారు. ఇక తన అంచనా ప్రకారం ఈ చిత్రానికి రూ.400 నుంచి 500 కోట్లు వస్తాయని నిర్మాత సాహు గారపాటి తెలిపారు. చిరంజీవి సరసన నయనతార నటించిన ఈ సినిమాలో వెంకటేశ్ అతిథి పాత్రలో సందడి చేశారు. 12న ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాన్ని అందుకుంది. దీంతో చిత్రబృందం తాజాగా సెలబ్రేషన్స్ చేసుకుంది. దర్శకనిర్మాతలతో పాటు చిరంజీవి, వెంకటేశ్, రామ్ చరణ్ ఆ సెలబ్రేషన్స్‌లో పాల్గొని కేక్ కట్ సందడి చేశారు.




## తుంబాడ్ దర్శకుడి మరో మూవీ మయసభ

తుంబాడ్' వంటి కల్ట్ క్లాసిక్‌ను అందించిన దర్శకుడు రాహి అనిల్ బార్వే నుంచి మరో సంచలనం రాబోతోంది. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన సరికొత్త చిత్రం 'మయసభ'. ఈ సినిమా టీజర్‌ను తాజాగా విడుదల చేసింది చిత్రయూనిట్. 'తుంబాడ్' తరహాలోనే ఈ సినిమాలో కూడా ఒక విభిన్నమైన ప్రపంచాన్ని ఆవిష్కరించబోతున్నట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా ఇందులో ప్రధాన పాత్రలో నటిస్తున్న జావేద్ జాఫ్రీ గతంలో ఎన్నడూ చూడని విధంగా ఒక కొత్త అవతారంలో కనిపిస్తూ అందరినీ ఆశ్చర్యపరిచారు. వీణా జమ్కర్, దీపక్ దామ్లే, మొహమ్మద్ సమద్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. ఈ చిత్రం జనవరి 30న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.






## నేనెందుకు క్షమాపణలు చెప్పాలి - మైలకా అరోరా

ఐటమ్ సాంగ్స్‌తోనే ప్రత్యేక క్రేజ్ సొంతం చేసుకున్నారు నటి మలైకా అరోరా. ఆమె చేసిన కొన్ని పాటలు సినిమాకే హైలైట్‌గా నిలిచాయి. గతేడాది కూడా రెండు పాటల్లో మలైకా మెరిశారు. కొందరు ఆమెను ఈ విషయంలో ట్రోల్ చేయగా.. తాజాగా ఆమె స్పందించారు. ఆ పాటల వల్ల తనకు శక్తి వస్తుందని తెలిపారు. తాను చేసిన ఐటమ్ సాంగ్స్ విషయంలో ఎవరికీ క్షమాపణలు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. 'నేను డ్యాన్స్ చేయడం ఎందుకు తగ్గించాలి. ఆ విషయంలో క్షమాపణలు ఎందుకు చెప్పాలి. ట్రోల్స్ ఎప్పుడూ వస్తూనే ఉంటాయి. డ్యాన్స్ చేయడం గొప్ప విషయం. అదో కళ. నిజమైన గౌరవంతో దాన్ని ఆస్వాదించాలి. 52 ఏళ్ల వయసులో నేను ఇలాంటి పాటల్లో హుషారుగా డ్యాన్స్ చేయగలుగుతున్నానంటే అది నా అదృష్టం. నేను సరైన మార్గంలోనే ప్రయాణిస్తున్నాను. ఇలాంటి పాటలతో అలరించడం నాకు చాలా శక్తినిస్తుంది. నన్ను చూసి మరికొందరు మహిళలు ఇలా హుషారుగా ఉంటే నాకు దానికి మించిన ఆనందం మరొకటి ఉండదు' అని మలైకా అన్నారు. 'ఛల్ ఛయ్య ఛయ్య ఛయ్య'.. 'మున్నీ బద్నామ్ హుయీ'.. నుంచి 'అనార్కలీ డిస్కో చాలి' వరకూ ఎన్నో పాటల్లో మలైకా తన కిర్రాక్ డ్యాన్స్‌తో అభిమానులను అలరించారు. గతేడాది కూడా హనీ సింగ్‌తో కలిసి 'చిల్‌గమ్', ఆదిత్య సర్పోదర్ దర్శకత్వంలో వచ్చిన 'థామా'లో రష్మికతో కలిసి పాయిజన్ బేబీతో ఆకట్టుకున్నారు.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com